

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | 23 నవంబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పాలన ప్రజలకు శ్రీరామరక్ష..

- సాంబశివరావును అధిక మెజార్టీతో గెలిపించండి
- కార్లు... సింహాలు మనకొద్దు



7లో...

నన్ను ఓడించేందుకు రూ.300 కోట్లు ఖర్చు

- మూడోసారి మోసపోకుండా కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి



12లో...



సీపీఐ(ఎం)కు పూర్వ వైభవం

- పాలేరులో తమ్మినేనికి పెరుగుతున్న ఆదరణ
- డబ్బు రాజకీయాలకు దీటుగా ఎర్రజెండా ప్రచారం
- శ్రామికుల ఇంటింటి ప్రచారం.. అపూర్వ స్పందన



నవతెలంగాణ- కూసుమంచి

పాలేరులో తమ్మినేని గెలుపుతో నియోజకవర్గంలో కమ్యూనిస్టులకు పూర్వవైభవం సంతరించుకుంటుందన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రంకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగరటం ఖాయమని కమ్యూనిస్టు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో సీపీఐ(ఎం)కు అపూర్వ స్పందన లభిస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు తిరస్కరించే విధంగా ఇంటింటి ప్రచారంలో ఎర్రజెండా గొప్పతనాన్ని, సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని పోరాట చరిత్రను ప్రజలకు వివరిస్తూ వస్తున్నారు.

డబ్బు రాజకీయాలకు దీటుగా ప్రచారం

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా నియోజకవర్గంలో కార్మికులు సొంతంగా వెళ్లి తమ్మినేనికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో డబ్బు కీలకం కావడంతో దాని వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. రోజుకో పార్టీ మారుతున్న అభ్యర్థుల చరిత్రను ప్రజలకు వివరిస్తున్నారు. చర్చకు లేవనెత్తుతున్నారు.

అభ్యర్థుల చరిత్రను వివరిస్తూ..

సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం.. విద్యార్థి దశ నుంచి నేటి వరకు

మిగతా 3లో...



ఉప్పూనిప్పూ ఒకేచోట

- ముస్తఫానగర్ లో అజయ్, తుమ్మల పక్కపక్కనే..
- ఒకరి వైపు మరొకరు చూసిన పాపాన పోలేదు..
- పోటాపోటీ నినాదాలతో దద్దరిల్లిన ప్రచారం
- ఒకే సమయంలో ఇద్దరికి పర్మిషన్ పై అనుమానాలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఉప్పూ నిప్పులా రగులుతున్న ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు పువ్వాడ అజయ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఖమ్మంలోని ముస్తఫానగర్ లో ఒకేచోట తారసపడ్డారు. పక్క పక్కనే ఉండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అటు బీఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ శ్రేణులు పోటా పోటీగా నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు 48 గంటలకు ముందు తమ షెడ్యూల్ కు సంబంధించిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రధాన పక్షాలు రెండు ఒకే చోట తారసపడినప్పుడు ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉన్న దృష్ట్యా పర్మిషన్స్ ఇచ్చేటప్పుడు పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అస్సలుకే మాటాల తూటాలు పేల్చుకుంటున్న ఖమ్మం నియోజకవర్గం ప్రధాన పార్టీ అభ్యర్థులు ఒకే సమయంలో ఒకే చోటకు ప్రచార నిమిత్తం రావడం చర్చనీయాంశంగా మారింది. అది కూడా ఇరుపార్టీల కార్యకర్తల నడుమ రెండురోజులుగా వివాదాలు నడుస్తున్న ప్రాంతంలోనే కావడం

మిగతా 3లో...

కేసీఆర్ సీఎం అయ్యాకే...

మత ఘర్షణలు లేని తెలంగాణ

- ముస్లింల సంక్షేమాభివృద్ధికి అధిక ప్రాధాన్యం
- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే సండ్ర గెలవాలి
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి



నవతెలంగాణ-సత్తుపల్లి

తెలంగాణ వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఎక్కడా మత ఘర్షణలు జరిగిన ఘటనలు లేవని, అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలంతా అన్నదమ్ముల్లా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని హెటిరో సంస్థల అధినేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి అన్నారు. బుధవారం సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాలులో జరిగిన ముస్లింల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో డాక్టర్ బండి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొన్ని దశాబ్దాల కాలం పాటు సాగిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హైదరాబాద్‌లో ఘర్షణలు జరగని రోజే ఉండక పోయేదన్నారు. 10 యేండ్లుగా యావత్ తెలంగాణ ప్రజానీకం ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత జీవనం గడుపుతున్నారంటే అందుకు

మిగతా 3లో...

అభివృద్ధి కావాలంటే పుల్లయ్యను గెలిపించండి

- అసమర్థ కాంగ్రెస్, అవకాశవాద బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించండి
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఈ నెల 30వ తేదీన జరుగుతున్న శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంతో పాటు సున్నం బట్టి, ములకపాడు, బైరాగులపాడు, కాటాయిగూడెం, మాహదేవ పురం, గ్రామాలలో ప్రజలను, వ్యాపార వర్గాలను ఓట్లు అభ్యర్థించి కారం పుల్లయ్యను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ....కారం పుల్లయ్య ఎన్నికల ప్రచారానికి ప్రజలు వ్యాపార వర్గాల నుండి మంచి ఆదరణ లభిస్తుంది అన్నారు. నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కారం పుల్లయ్యను గెలిపించాలని అసమర్థ కాంగ్రెస్, అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల అభ్యర్థులను ఓడించాలని అన్నారు. ఆ పార్టీలు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, నియోజకవర్గంలో అమర జీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు ఎమ్మెల్యేలుగా పనిచేసి మచ్చలేని నీతివంతమైన పాలన అందించారన్నారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం అనేక ఉద్యమ పోరాటాలకు సీపీఐ (ఎం) నాయకత్వం వహించారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు వచ్చాయంటే ఉపాధి పని చేస్తున్నారంటే, తునికి ఆకు బోనస్ చెల్లింపు పార్టీ పోరాటం కృషి ఫలితమే అన్నారు. పుల్లయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన



ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డబ్బు సంచులతో వచ్చే అభ్యర్థులను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మెన్ యలమంచి రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కోర్స చిలకమ్మ, మండల నాయకులు యలమంచి శ్రీనివాసరావు (శీనుబాబు), కాక కృష్ణ, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, ఎండి బేగ్, రాంబాబు, ఎస్.కె హుస్సేన్ అహ్మద్, బైరెడ్డి సతీష్. కిరణ్ మారాయిగూడెం సర్పంచ్ తోడం తిరుపతిరావు, సమ్మక్క, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

c m y k

సీపీఐ(ఎం)కు పెరుగుతున్న ప్రజా మద్దతు



- మధిరలో త్రికోణ పోటీ
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-మధిర

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులపైన ప్రజల తీవ్రమైన అసంతృప్తిగా ఉన్నారని, ఆ అభ్యర్థుల పేర్లు చెప్తే ఆ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కూడా డబ్బులు ఇవ్వకపోతే కనీసం కరపత్రాలు పంచే దిక్కు కూడా లేదని, నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ప్రజాధరణ పెరుగుతుందని సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ అన్నారు. బుధవారం మధిర బోడెపుడి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు కూడా డబ్బులిచ్చి కూలీలను తీసుకెళ్లారు.. తప్ప తమలాగా స్వచ్ఛందంగా పార్టీ కోసం అంకితంగా పనిచేస్తూ మీటింగులకు హాజరైన ప్రజలు లేరని, దీనికి కారణం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకపోవడం.. కేవలం కమిషన్ల కోసం కాంట్రాక్టర్ల కోసం పనులు చేయడం వాటిని అభివృద్ధి అని ప్రచారం చేయటం కాంగ్రెస్ టీఆర్ఎస్ లకు తెలిసిన రాజకీయాలు అని అన్నారు. సీపీఐ(ఎం)కు పెరుగుతున్న ప్రజాదరణ తాను గత 20 రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య హయాంలో వచ్చిన ఇల్లు ఇళ్ల స్థలాలు మంచినీరు రోడ్లు డొంక రోడ్లు విద్యుత్ లైన్లు రేషన్ కార్డులు వంటి అవసరాలు తెలుసుకొని ప్రజా అవసరాలు తీర్చిన మహానుభావులను వారి వారసుడిగా నన్ను దీవిస్తున్నారన్నారు. 15 సంవత్సరాలుగా భట్టి విక్రమార్క మాటలు, సినిమా డైలాగులు తప్ప మధిర ప్రజలకు ఉపయోగపడే పని ఒక్కటి చేయలేదని ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ప్రజల మధ్య చిచ్చులు పెట్టి ఘర్షణలు చేయటంలో భట్టి విజయం సాధించాడని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజుకు నిత్యం పదవీ వ్యామోహం తప్ప ప్రజల అవసరాలు ఏమాత్రం పట్టవని జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఉండగా ఎమ్మెల్యే పదవి కోసం వెంపర్లాడటం సరైనది కాదు అని పదవి కోసం కమల రాజు సులువుగా పార్టీ మారుతాడని ఏమాత్రం నైతిక విలువ లేని వ్యక్తి అని అలాంటి వ్యక్తిని నమ్మి ఏ పార్టీ ఓట్లు వేయదని ప్రజలు అంటున్నట్లు తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి ఉపయోగించి ప్రజలకు ఏం సాధించి పెట్టాడు? ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిజంగా బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాడా? గ్యారెంటీ ఏమిటి అని ప్రశ్నించాడు. మధిర నియోజకవర్గంలో ఖమ్మం నుండి బోనకల్లు రోడ్లు సిరిపురం నుండి నెమలి రోడ్డు, అంతర్గత రోడ్లు తీవ్రమైన ప్రమాదకరంగా ఉన్నాయని మడుపల్లి గ్రామాన్ని ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా భట్టి విక్రమార్క మున్సిపాలిటీలో కలిపితే లింగాల కమల రాజు గ్రామ పంచాయతీగా విడగొట్టామని ప్రచారం చేసి సంబరాలు చేయించి చేతులు దులుపుకున్నాడని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్లు ఏం చేశారు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు? కేసీఆర్ తాను నిర్వహించిన సభలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తీవ్ర స్థాయిలో విమర్శించి మధిరలో మాత్రం భట్టి పై విమర్శలు చేయడానికి ఎందుకు వెనకడుగు వేశారని భట్టిపై అంత ప్రేమ ఎందుకని? అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఈ హామీలు అమలు చేయని ప్రభుత్వంపై నోరు మెదపని ప్రతిపక్ష నాయకుడు, సీపీఐ(ఎం) కార్యకర్తలను సానుభూతి పరులపై దాడులుచేయించినందుకు ప్రజలు ఓట్లు వేస్తారా?ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన బట్టి విక్రమార్క పోరాడాల్సిన భ ట్టీ విక్రమార్క పోరాటాల్లో ఎందుకు లేడు? కేవలం కేసీఆర్‌కి లొంగిపోయి పనిచేయడం వల్లనే అనే విషయం ప్రజలుగమనించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి, మద్దాల ప్రభాకర్, తేలపోలు రాధాకృష్ణ, పడకంటి మురళి, వడ్రాణపు, మధు నాయుడు, శ్రీరాములు దోర్నాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు ఖమ్మం

IA 8/2023, IN, IA 9/2023, IN
IA 10/2023, IN, OS NO. 154/2018

బిట్వీన్:
1) జల్లా నరసింహారావు మరియు ఇతరులు ..... వాదులు
మరియు
1) మహమ్మద్ ముంతాజ్ ఖాన్ (డైడ్) మరియు R2&R3&R6 ....ప్రతివాదులు

నోటీస్

R2: ముప్పారపు శ్రీనివాసరావు తండ్రి: బుచ్చయ్య వయస్సు: 40 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం డోర్ నెం. 98, పైలట్ కాలనీ, మణుగూరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
R3: నూతలపాటి మురళీధర్ రావు తండ్రి: రామయ్య వయస్సు: 54 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం ఇం.నెం. 6-3-18, ఇల్లందు రోడ్, ఖనాపురం హవేలీ ఖమ్మం టౌన్ మరియు జిల్లా
R6: వహీదాషరీఫ్ మహమ్మద్ భర్త: మహమ్మద్ షరీఫ్, వయస్సు: 50 సం॥లు, వృత్తి గృహిణి నివాసం: ఫ్లాట్ నెం. 401, మల్లిక రెసిడెన్సీ 4వ ఫ్లోర్, సాలార్ జంగ్ కాలనీ, టోలీచౌకీ హైదరాబాద్

పైన పేర్కొన్న కేసు నందు ప్రతివాది నెం.2 మరియు 3 మరియు 6 అయిన మీరు కోర్టు వారి ఎదుట హాజరగుటకు ది. 29/11/2023 న వాయిదా నిర్ణయించనైనది. కావునా మీరు గానీ, మీన్యాయవాది ద్వారాగానీ ది. 29/11/2023 న ఉ॥గం॥ 10:30 ని॥లకు హాజరు కాగలరు. లేనియెడల కేసును కోర్టు వారు మీపరోక్షమున నిర్ణయించెదరు

//కోర్టు వారి అనుమతితో//
బి.కళ్యాణ్‌రావు న్యాయవాది, ఖమ్మం

ది. 22/11/2023 ఖమ్మం

మహారాజ శ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం

OS NO. 1334/2023

బిట్వీన్:
1) వడ్డాలపు విజయలక్ష్మి
2) వడ్డాలపు నిహారిక
3) వడ్డాలపు ఇంద్ర ..... వాదులు
మరియు
1) వడ్డాలపు శ్రీనివాస్
2) ఎవరికి సంబంధించితే వారికి ....ప్రతివాదులు

నోటీస్

D2: ఎవరికి సంబంధించితే వారికి

పైన తెలిపిన వాదులు లేటు వడ్డాలపు చంద్రమోహన్ గారి భార్య మరియు కూతురు మరియు కుమారుడు అయి ఉన్నారు లేటు వడ్డాలపు చంద్రమోహన్ గారు మరణించినారు. వారికి వాదులు తప్ప ఇతర చట్టబద్ధమైన వారసులు లేరు. కావున వాదులను లేటు వడ్డాలపు చంద్రమోహన్ గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్స్ దావాను దాఖలు పరిచినారు. ఇట్టి దావా ది. **01/12/2023 న వాయిదా ఉన్నది.** ఎవరికైనా ఏమైనా అభ్యంతర,ఆక్షేపణలు ఉన్నయెడల ది. 01/12/2023 న ఉ॥గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
తవనం శేఖర్‌రెడ్డి
న్యాయవాది, ఖమ్మం

మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, మధిర

ఓ.యస్. నెం. 158/2023

బిట్వీన్ ::
1) సత్తెనపల్లి రాజేశ్వరి
2) లింగం నాగ సిద్దార్థ .....వాదులు
మరియు
1) తహశీల్దారు బోనకల్ మండలం, ఖమ్మం
2) ఎవరికి సంబంధించితే వారికి .....ప్రతివాదులు

నోటీసు

పైన తెలిపిన వాదులు, లేటు లింగం జానకి మరియు లేటు లింగం సుబ్రహ్మణ్యం గార్ల కూతురు మరియు కుమారుడు అయి ఉన్నారు. లేటు లింగం జానకి మరియు లేటు లింగం సుబ్రహ్మణ్యం గార్లు మరణించినారు. వారికి వాదులు తప్ప ఇతర చట్టబద్ధమైన వారసులు లేరు. కావున వాదులను లేటు లింగం జానకి మరియు లేటు లింగం సుబ్రహ్మణ్యం గార్ల చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన కోర్టు వారి నందు డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్స్ దావాను దాఖలు పరచినారు. ఇట్టి దావాపై ఎవరికైనా ఏమైనా అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న యెడల ది. 28-12-2023 ఉ॥గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
B అనిల్ కుమార్
న్యాయవాది, మధిర,
735: 6300843742

బహిరంగ ప్రకటన

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా MSME బ్రాంచి ఖమ్మం రిప్రజై చీఫ్ మేనేజర్ గారి సూచనల మేరకు యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ శ్రీ ఆంజనేయ రైస్ ఇండస్ట్రీస్ కల్లూరు రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్స్ G. కిశోర్, K. రవికుమార్ గార్లు షెడ్యూల్ ఆస్తి హక్కుదారులైన G. కిశోర్, P. అవినాష్ గారి వద్దనుండి కిరాయి నామా ద్వారా మార్టిగేజ్ లోన్ కొరకు దరఖాస్తు చేసియున్నారు. సదరు G. కిశోర్, P. అవినాష్ గార్లు క్రితం రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2071/2022 ద్వారా M. నాగేశ్వరరావు CH. జానార్ధన్‌రావు CH. రాజేశ్వరి గార్ల తరఫున GPA లైన R. వరలక్ష్మి G. సౌజన్య ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు M. నాగేశ్వరరావు లోగా రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 462/2014 ద్వారా 1210 గజాలు మరియు CH. జనార్ధన్‌రావు గారి తండ్రి మరియు CH. రాజేశ్వరి గారి భర్త అయిన లేటు పెద కిష్టయ్య గారు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1833/13 వారి ద్వారా 1452 గజాలు కొనుగోలు చేసియున్నారు. వారి తదనాంతరం వారి వారసులైన CH. జనార్దన్‌రావు గారు CH. రాజేశ్వరి గార్ల తరఫున GPA No. 3052/2020 వారి అధికారము బదిలీ చేసినారు. సదరు CH. పెద కిష్టయ్య గారు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1833/2013 ఊటుకురు లీల ద్వారా 1452 గజాలు కొనుగోలు చేసియున్నారు. సదరు ఊటుకూరు లీలగారు రిజిస్టర్డ్ GPA నెం. 1834/2013 ద్వారా ఉపాధ్యాయుల పురుషోత్తమశర్మ గారికి వారి అధికారములు దకలు పరిచినారు. సదరు ఊటుకూరు లీల గారి భర్త అయిన ఊటుకూరు పరాంకుషరావు గారి స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నవి. వారి తదసంతరం వారి వారసురాలుగా ఊటుకూరు లీలగారు క్రయపరిచినారు. కావున లేటు చింతలపుడి పెద కిష్టయ్య గారివారసులు మరియు ఊటుకూరు లీలగారి వారసులు బ్యాంక్ వారికి తనఖా చేయుటలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో 7 రోజులలో తెలుపగలరు

షెడ్యూలు ఆస్తి:

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కల్లూరు సబ్ జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు గ్రామపంచాయతీ, కల్లూరు గ్రామ రెవిన్యూ సర్వే నెం. 1189/ఆ/2/1, 1189/ఆ/2 మిం.లే ఇటికరాళ్ళ చెరువు పోవు రోడ్డు నందు మరియు ఖాళీస్తలము విస్తార్ణం: 2117-50 చ.గజములు = 1770-48 చ.మీటర్లు గల **స్థిరాస్థినకు హద్దులు:**
తూర్పు : గ్రామపంచాయతీ రోడ్డు
పడమర : ఉపాధ్యాయుల పురుషోత్తమశర్మ మరియు షేక్ మోసిన్ గార్ల స్థలము
ఉత్తరం : మాడిశెట్టి ధనలక్ష్మి గారి స్థలము
దక్షిణం : సౌమిత్రి మాధవి గారి స్థలము

కాల్లూరి రాధాకృష్ణారావు
న్యాయవాది, ఖమ్మం

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేయండి

మధిర : సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధ వారం మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బంజారా కాలనీలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శీలం. నరసింహారావు, మండల కార్యదర్శి మందా సైదులు, పట్టణ కార్యదర్శి ఫణింద్ర కుమారి, తేలబోలు రాధాకృష్ణ, పడకండి మురళి పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

గుర్రం హరీష్, నిషాంత్ పేరుమీదగల డాక్యుమెంట్ సేల్‌డీడ్ నెం: 5525/2015 ఖమ్మం VDO's కాలనీలో గల మాఇంటి వద్ద నుండి కైకొండాయిగూడెంలో గల గ్రానైట్ ఫ్యాక్టరి వద్దకు బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. ఇవి ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెంబరుకు సమాచారము ఇవ్వగలరని మనవి.

సెల్: 9494446270

CHANGE OF NAME

I, VENKATA SUVARCHALA RADHIKA DARIVEMULA (Old Name), W/o. Darivemula Sita Rama Anjaneya Prasad, R/o. H.No.10-6-94B/3, Ramalayam Center, Burhanpuram, Khammam Urban, Khammam City & District, Telangana State. I have changed my name as **SRIRANGAM VENKATA SUVARCHALA RADHIKA.** Here after my name known as **SRIRANGAM VENKATA SUVARCHALA RADHIKA (New Name)** for all purposes.

FORMAT C-2

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th september, 2018, of Hoble Supreme Court in WP (civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **ALL INDIA FORWARD BLOCK (AIFB) TELANGANA STATE**
Name *of* the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
Name of State MT : **TELANGANA STATE**
1) Name *of the* Constituency : **112- KHAMMAM ASSEMBLY**
Name *of the* candidate : **PALVANCHA RAMARAO**

(5) Pending criminal cases

(i) I declare that there is no pending criminal cases against me: NOT APPLICABLE (Tick this alternative if there is no criminal case pending against the candidate andwrite NOT APPLICABLE against alternative (ii) below)

(a) FIR No. with name and address of police Station concerned	(i) FIR.No. 277/2018 Khammam & III Town PS (ii) FIR.No. 255/2016 Townl Town
(b) Case No. with Name of the court.	(i) CC.NO.817/2019 5-Special Judicial Magistrate Of First Class For Trial Of Cases Under Telangana Prohibition And Excise Acts Cum V Additional Junior Civil Judge, Khammam. (ii) CC No. 1188/2018, 2-I Additional Junior Civil Judge-Cum-Special Judicial Magistrate Of First Class (Juvenile Court), Khammam
(c) Section (s) of concerned Acts/Codes involved (give no, of the section), e.g., section _ of IPC, etc.,	Cr. PC Sec.102 IPC Sec. 406,420,506,R/W.34 IPC

* In the case of election to council of states or election to legislative council by MLA's mention the election concerned in place of name of counstituency.

సీపీఐ(ఎం)కు పూర్వ వైభవం

మొదటిపేజీ తరువాయి

ఎర్రజెండాను విడువకుండా, నీతివంతమైన రాజకీయాలు చేస్తూ, పార్లమెంటు సభ్యుడిగా, అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రజా సమస్యల కోసం తన ప్రజా వాణిని వినిపించారు. ఖమ్మం జిల్లాలో ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసి, ఎందరో కమ్యూనిస్టు కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి తలాపునే ఉన్నా జిల్లాకు నీటి కష్టాలు తప్పలేదు. వృథాగా పోతున్న గోదావరి జలాలను లిఫ్ట్ చేస్తూ పాలేరు జలాశయంలో కలిపితే పాలేరు నియోజకవర్గంతోపాటు, ఖమ్మం జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందని గుర్తించిన ఆయన దుమ్ముగూడెం నిర్మాణం కోసం 2600 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఇప్పుడు ఆ అంశం కూడా ఎన్నికల్లో చర్చనీయాంశం అవుతోంది. దేవాదుల, సీతారామ ప్రాజెక్టు గురించి చర్చలు నడుస్తున్నప్పుడు ఎవరి వల్ల ఆ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందనేది జనం చర్చించుకుంటున్నారు.

తమ్మినేని చేసిన పోరాటంలో మచ్చుకు కొన్ని ఫలితాలు..

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా పాలేరును సస్యశ్యామలం చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెప్పుకుంటోంది. కానీ ఆనాడే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని, గోదావరి జలాలు గోదారి జలాలను తీసుకొచ్చి పాలేరులో కలిపితే సస్యశ్యామలవుతుందని గుర్తించి పాదయాత్ర నిర్వహించారు తమ్మినేని. ఆ పోరాట ఫలితంగానే ఆనాటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సమయంలో రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ అనే పేర్లతో ఆ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశారు. నేడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం దుమ్ముగూడెం ప్రాజెక్టుకు సీతారామ సాగర్ అనే నామకరణ చేసింది. ఏ ప్రభుత్వమైనా ప్రజల మీద ఉన్న ప్రేమతో శంఖుస్థాపనలు చేయలేదు. తమ్మినేని పాదయాత్ర ఫలితంగానే ఈ ప్రాజెక్టు మంజూరైందని పాలేరు ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

ఎస్సీ సబ్‌ప్లాన్ అమలు

ఆనాడు రాష్ట్రంలో దళితవాడలను పట్టించుకునే పాలకులే లేరు. దళిత వాడల అభివృద్ధికై తమ్మినేని రాష్ట్రవ్యాప్తంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేసి దళితవాడలు తిరుగుతూ వారి స్థితిగతులపై అధ్యయనం చేశారు. దళితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాల మెడలు వంచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం రూపుదాల్చడంలో సైకిల్ యాత్ర ప్రభావం పడింది. ఈరోజు ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ వార్డులలో అభివృద్ధి సీసీ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు ఇలాంటి కనీస మౌలిక సదుపాయాలు అమలులోకి వచ్చాయంటే అది కేవీపీఎస్, తమ్మినేని నాయకత్వాన నిర్వహించిన సైకిల్ యాత్ర ఫలితమేనని దళిత వాడల్లో చర్చ నడుస్తోంది. తెలంగాణలో సామాజిక న్యాయం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా 5 నెలలపాటు 4,200 కిలోమీటర్లపాటు చేసిన ఈ పాదయాత్రను ఈ సమయంలో గుర్తు చేసుకుంటున్నారు. పాదయాత్ర డిమాండ్లకు తలొగ్గి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది.

గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించిన ఫలితంగా పాలకులు దిగొచ్చి సాధ్యం కాదన్న పట్టాలను ఈరోజు గిరిజనులకు అందజేస్తున్నారంటే అది ఎర్రజెండా పోరాట ఫలితమే అని గిరిజనులు మాట్లాడుకుంటున్నారు. తమ్మినేనిలాంటి నాయకుడిని మనం గెలిపించుకుంటే ఉపయోగం జరుగుతుందని, ప్రజలు ఆలోచింపజేసే విధంగా ఇంటింటి ప్రచారంలో కామ్రేడ్స్ ప్రజలకు వివరిస్తున్నారు.

ప్రజా గొంతుకను అసెంబ్లీ పంపండి
బండి రమేష్, సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, ప్రజల పక్షాన నిలబడి, పాలక పక్షాలతో కలబడి, చట్టసభల్లో ప్రజా గొంతుకగా ప్రజల పక్షాన పోరాడే నాయకుడు తమ్మినేని వీరభద్రం. ఇలాంటి ప్రజా గొంతుకను పాలేరు నియోజకవర్గంలో గెలిపించుకోవాలి. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రజలు తమ్మినేనిని గెలిపించి అసెంబ్లీ పంపాలి.

ఉప్పూనిప్పూ ఒకేచోట

మొదటిపేజీ తరువాయి

గమనార్హం.

ఆ కొద్దిసేపు అయోమయం..

కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ముస్తఫానగర్ లో ప్రచారం నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. అదే సమయంలో అటు వైపే బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ర్యాలీగా ప్రచారానికి వచ్చారు. ఇంకేముందు రెండు పక్షాలు ఒక్కచోట మోహరించినట్లైంది. ఎవరూ తగ్గేదే లేదన్నట్లుగా ఎవరి కార్యక్రమంలో వారు సీరియస్ ఉన్నారు. ఖమ్మంలో ప్రచారం హోరెత్తుతున్న సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పోలీసులు ఇద్దరి ప్రచారాలకు ఒకే సమయానికి అనుమతి ఇవ్వడం విమర్శలకు తావివ్వడం నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతుంది. పోలీసులు ఇచ్చిన సమయంలోనే అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారా..? లేక ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారా..! అనే అంశంపై చర్చ మొదలైంది.

ఆసక్తి... ఆందోళన..

ఇటీవల ఈ ఇద్దరు అభ్యర్థుల మధ్య ఎన్నికల ప్రచారంలో మాటలు తూటలై పేలుతున్నాయి. రెండు శిబిరాలు పరస్పరం సీరియస్ గా ఉన్నాయి. అటువంటి సమయంలో అక్కడ ఏం జరుగుతుందో అనే ఆసక్తితో పాటు మీరు పార్టీల శ్రేణులు పరస్పరం దూషించుకుంటే ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందనే ఆందోళన సైతం అక్కడ నెలకొంది. అభ్యర్థులు ఒకరిని ఒకరు చూసుకుంటారా? పలకరించుకుంటారా? ఏదైనా సంభాషణ జరగొచ్చా..! అనే ఆసక్తి నెలకొంది. అక్కడున్న వారంతా ఇరువురు అభ్యర్థుల వైపు చూడ సాగారు.. కానీ తుమ్మలవైపు అజయ్.. అజయ్ వైపు తుమ్మల తల కూడా తిప్పకుండా వెళ్లిపోయారు. చివరకు తుమ్మల తన ప్రసంగాన్ని యధావిధిగా కొనసాగించి ముగించుకొని వెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో పోలీసులు ఊపిరి తీసుకున్నారు.

పల్లె పల్లెకు తపాలా సేవలు విస్తరణ

ఎస్‌డిఐపీ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-అశ్వారావుపేట

ప్రస్తుతం పట్టణం, నగరాలకు ఏ పరిమితం అయిన తపాలా సేవలు భవిష్యత్తులో పల్లె పల్లెకు, ప్రతి ఇంటికి చేరాలనే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం సామాజిక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పాల్వంచ ఎస్.డి.ఐ.పి ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక ఉప తపాలా కార్యాలయంలో బుధవారం ఎస్.పీ.ఎం శ్యాం మహేంద్ర అధ్యక్షతన అశ్వారావుపేట, మరో 17 బ్రాంచి పోస్టాఫీసుల బీ.పీ.ఎం, ఏ బీ పీ ఎం, జీ.డీ.ఎస్ సిబ్బందితో జరిగిన తపాలా సామాజిక అభివృద్ధి కార్యక్రమానికి (డీ.సీ.డీ.పీ) ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్వంచ మెయిల్ ఓర్ సీస్ శేషు, బీ.పీ.ఎంలు, జీ.డీ.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిపాలెంలో యువకుని దారుణ హత్య

- సంచలనాన్ని కలిగించిన ఘటన

నవతెలంగాణ -బూర్గంపాడు



మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో గురువారం రాత్రి సమయంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు గడ్డపారతో బలంగా పొడిచి చంపి వేసిన సంఘటన తీవ్ర సంచలనాన్ని కలిగించింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. రెడ్డి పాలెం గ్రామానికి చెందిన మిరియాల నవీన్(23) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన షేక్ అఫ్రీద్ చికెన్ షాపు నడు పుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలోని ఓ మహిళతో నవీన్ సన్నిహితంగా ఉండటం ఆఫీద్ కు నచ్చలేదు. ఈ విషయంలో గతం లో పలుమార్లు ఇరువురు మధ్య గొడవలు జరిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. కాగా నవీన్‌పై కక్ష పెంచుకున్న నిందితుడు గురువారం రాత్రి సమయంలో ఇంటి ముందు నవీన్ ను గడ్డపారతో బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా మృతుడి తలను తీవ్రంగా గడ్డపారతో పొడవటంతో చూడ టానికే భయంకరంగా కనిపించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హత్యపై ఆరా తీశారు. నిందితుడు అప్పటికే పరారయినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ హత్యకు అక్రమ సంబంధమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహానికి బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడు అన్నయ్య నాగేంద్ర ఫిర్యాదు మేరకు ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొత్తగూడెంలో వామపక్ష ఐఖ్యత రాష్ట్రంలో నాందికావాలి

- కూనంనేని గెలుపుకు సీపీఐ(ఎం) కృషి చేయాలి

- "కంకి కొడవలి" గుర్తుకే ఓటు వేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కాసాని

నవతెలంగాణ-కొత్తగూడెం



వామపక్షాల బాధ్యత చాటే విధంగా కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్, టీజేఎస్, వైయస్సార్ టిపిలు బలపరిచిన కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుకు సీపీఐ(ఎం) శ్రేణులు పెద్ద ఎత్తున పనిచేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సూచించారు. బుధవారం స్థానిక మంచిగంటి భవన్‌లో కూరపాటి సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సెంటర్ శాఖ సమావేశంలో కాసాని మాట్లాడారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థిగా పోటీలో ఉన్న కూనంనేని సాంబశివరావు గెలిపించేందుకు సీపీఐ(ఎం) శ్రేణులు సీపిఐతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి, అత్యధిక మెజారీటితో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సీపీఐ(ఎం)కు పొత్తులేకున్నప్పటికీ, కొత్తగూడెం నియోజకవర్గంలో వామపక్షాల ఐక్యత చాటేందుకు సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివ రావు గెలుపుకు సిపిఎం పూర్తి స్థాయి మద్దతు ఇస్తుందని, గెలుపుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ వామపక్షాల ఐక్యత తెలంగాణ రాష్ట్రంలో బలపడాలని, ఈ ఐఖ్యత కొత్తగూడెం నియోజకవర్గం నుండి ప్రారంభం కావాలన్నారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా వామపక్షాలు కలిసి పనిచేయాల్సిన తరుణం ఉందని పేర్కొన్నారు. కూనంనేని గెలుపుతో వామపక్షాల ఐక్యత చాటాలన్నారు. కొత్తగూడెంలో ఏర్పడ్డ ఐక్యత దారి రాష్ట్రంలో దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ప్రజల్లో సిపిఐ అభ్యర్థి గెలుపుకు సిపిఎం శ్రేణులు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికే క్షేత్రస్థాయి వరకు పూర్తిస్థాయి సంకేతాలు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్, టీజేఎస్, వైయస్సార్ టిపిలు బలపరిచిన సాంబశివరావు "కంకి కోడవలి" గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో సెంటర్ శాఖ కార్యదర్శి నందిపాటి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు జునుమాల నగేష్, సలీం, డి.వెంకటేశ్వరరావు, చల్లా రాజేశ్వరి, రసూల్‌బీ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సీఎం అయ్యాకే...

మొదటిపేజీ తరువాయి

కారణం కేసీఆరేనన్నారు. తెలంగాణ వచ్చాకే ముస్లింల అభివృద్ధిపై కేసీఆర్ దృష్టి సారించారన్నారు. సామాజిక, రాజకీయ పరంగా ముస్లింలకు సముచిత స్థానం ఇస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ క్రమంలో ముస్లింని ఉప ముఖ్యమంత్రి చేయడమే ఇందుకు తార్కాణమన్నారు. ఇదే క్రమంలో అన్ని సామాజిక వర్గాలను సమాన దృష్టితో చూసే తత్వం కేసీఆర్‌ది అన్నారు. ఈ నేపథ్యంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ సామాజిక వర్గాల పర్వదినాలకు ప్రభుత్వ పరంగా కానుకలు అందించడం, ఇఫ్తార్‌లు ఏర్పాటు చేయడం, అన్ని వర్గాల ప్రజలకు చీరలు అందించడం ఇతరత్రా కార్యక్రమాలు చేపడుతూ ఆయా కులాలను కేసీఆర్ గౌరవించుకుంటూ రావడం గత 10 యేండ్లుగా ఆనవాయితీగా మారింద న్నారు.

పిలిస్తే పలికే ప్రజల మనిషి సండ్రను గెలిపించుకుందాం

నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఎవరు పిలిచినా పలికే మనిషి, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే సండ్ర వెంకటవీరయ్యను గెలిపించుకుందామని పార్థసారధిరెడ్డి కోరారు. ఇకనుంచి సండ్రకు తోడుగా నేనుంటాన్నానన్నారు. పనిచేసే ప్రభుత్వం, పేదల సంక్షేమాభివృద్ధి కోసం పాటుపడే ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలంటే సత్తుపల్లిలో సండ్రను గెలిపించుకోవాలన్నారు. వ్యాపార రంగంలో ఉన్న తనను కేసీఆర్ పిలిచి ఎంపీని చేశారన్నారు. తాను సంపాదించిన దాంటో కొంత వరకైనా ప్రజోపయోగ కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి నిర్ణయించుకున్నానన్నారు. ట్రస్ట్ తరపున హెల్త్‌కార్డులు అందించి ఉచిత వైద్యాన్ని నియోజకవర్గ ప్రజలకు అందిస్తామని డాక్టర్ బండి తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అర్హులకు ఇంటి వద్దనే ఓటు హక్కు పూర్తి చేశాం

ఎంపీడీఓ చంద్రశేఖర్

నవతెలంగాణ-పినపాక

అర్హులైన దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటివద్దని ఓటు వేసే సౌకర్యాన్ని ఎలక్షన్ కమిషన్ ఈ సంవత్సరం కల్పించిందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని రెండు సెక్టార్లలో 12 ఓట్లకు ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్, సెక్టర్ ఆఫీసర్లు ఎంపీఓ వెంకటేశ్వరరావు, విజయ్ కష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీరభద్రం, బాలకృష్ణ, పోలింగ్ బూత్ అధికారుల ఆధ్వర్యంలో రహస్య ఓటింగ్ ప్రక్రియ కొనసాగిందన్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో వీడియోగ్రఫీ విధానం ద్వారా రికార్డింగ్ సైతం చేయబడిందని తెలియజేశారు.



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను రాజకీయ ఎజెండాగా మార్చాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను రాజకీయ ఎజెండాగా మార్చాలని సీఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. బుధవారం సింరేణి కార్పొరేట్ పరిధిలో సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు 25 వేల మంది పనిచేస్తున్న వారి సమస్యలు, చట్టబద్ధ బోనస్ 20 చెల్లించాలని, జీవో నెంబర్ 22 ప్రకారం హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వాటర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం పోటీ చేస్తున్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు ఈ సమస్యలను రాజకీయ ఎజెండాగా పెట్టి చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్నటు వంటి కార్మికులను కలుస్తూ గ్రూప్ మీటింగ్ నిర్వంచారు. కరపత్రం పోస్టర్ ద్వారా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్మిక నాయకుడు నిత్యం ప్రజల కోసం కార్మిక వర్గం కోసం పోరాడే వ్యక్తి కొత్తగూడెం సీపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, సిఐటియు ఎస్సికేఎస్ రాష్ట్ర నాయకులు సూరం అయిలయ్య, ప్రభాకర్, శ్రీను, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
04
ఖమ్మం
గురువారం నవంబర్ 23 2023 www.navatelangana.com

24న మాణిక్ సర్కార్ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.సాయిబాబు

నవతెలంగాణ-ముదిగొండ



ఈనెల 24న ముదిగొండలో ఎన్నికల ప్రచార బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారని, సభ విజయవంతం చేసేందుకు పార్టీ ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేసి విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మందడపు సాయిబాబు పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 24న ముదిగొండలో ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల నాయకుల టిఎస్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాణిక్య సర్కార్ హాజరయ్యే ఈసభకు మండలంలోని వివిధ గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు,నాయకులు, సానుభూతిపరులు,ప్రజలను భారీ సంఖ్యలో తరలించాలన్నారు. మధిరలో సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ గెలుపుకు కృషి చేయాలన్నారు. మధిర గడ్డపై ఎర్రజెండాను రెపరెపలాడించాలన్నారు. అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి ఎర్రజెండాను గెలిపిస్తే మధిర నియోజకవర్గం పురోభివృద్ధి పురోగమిస్తుందన్నారు. సిపిఐ(ఎం) హయాంలోనే మధిర ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీరు అందించి, ఈప్రాంత రైతులు,ప్రజలను ఆదుకున్నది ఎర్రజెండాన్నారు. పేదల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉండాలని,కమ్యూనిస్టు పార్టీ,కార్మిక కర్షక ప్రజా ఉద్యమ నాయకులు పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారని,భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి పాలడుగు భాస్కర్ ను గెలిపించాలని ఎం సాయిబాబు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్,బండి పద్మ,మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,వైస్ఎంపీపీ మంకెన దామోదర్,మండల నాయకులు మందరపు వెంకన్నపద్మ ప్రభావతి,కందుల భాస్కరరావు,బట్టు రాజు, ఇరుకు నాగేశ్వరరావు,కోలేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మద్ది చిన్నప్పకు నివాళులర్పించిన నున్నా

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించిన చిన్నప్ప : బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరాటౌన్



రోడ్డు ప్రమాదంలో మరణించిన వల్లాపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) అభిమాని మద్ది చిన్నప్ప చిత్రపటానికి బుధవారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ వల్లాపురం గ్రామానికి చెందిన గొర్రెముచ్చు అజారయ్య, మద్ది రాములును కమ్యూనిస్టులని ప్రభుత్వ సైన్యం 75 సంవత్సరాల క్రితం సజీవంగా పట్టుకొని బోనకల్ మండలం గోవిందపురంలో మంటల్లో వేసి చంపిన్నారని, అప్పటి నుంచి కమ్యూనిస్టు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించిన గ్రామం వల్లాపురం అన్నారు. మద్ది చిన్నప్ప సిపిఐ(ఎం) సభ్యుడుగా అనేక ప్రజా పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించిన వ్యక్తి అన్నారు. చిన్నప్ప రోడ్డు ప్రమాదంలో మరణించటం అత్యంత బాధాకరమైన విషయమని తెలిపారు. అనంతరం సిపిఐ(ఎం) గ్రామ శాఖ చిన్నప్ప కుటుంబానికి ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, శాఖ కార్యదర్శి బాజోజు రమణ, గొర్రెముచ్చు యాకుబ్, మద్ది అల్వేన్, జయపాల్ రూబ్బెన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు విజయం కోసం ప్రచారం

నవతెలంగాణ-బోనకల్



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం కోసం మండల పరిధిలోనే పలు గ్రామాలలో బుధవారం విస్తృతంగా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ప్రచారం నిర్వహించారు. రావినూతల, ముష్టికుంట్ల, బోనకల్, గోవిందాపురం ఎల్, పెద్దబీరవల్లి, ఆళ్లపాడు, చొప్పకట్లపాలెం, చిరునోముల, మోటమర్రి తదితర గ్రామాలలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పాలడుగు భాస్కర్‌కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారన్నారు. ఈ ముగ్గురి అభ్యర్థులలో ప్రజల కోసం పనిచేసే అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరారు. డబ్బు సంచులతో వస్తున్న అభ్యర్థులకు ఈ ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయా గ్రామాల సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని వీరభద్రం విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-రఘునాథపాలెం

సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ దారేడు, పడమటి తండా గ్రామపంచాయితీలో ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గంలో తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి పేదలకు అండగా ఉన్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ కన్వీనర్, పి. సంగయ్య, జోన్ కమిటీ బాధ్యులు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, కామంచికల్ శాఖ, సెక్రెటరీ, అనంతిని వీరయ్య, శాఖ సభ్యులు, చెరుకూరు మురళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు, కుమ్మరి నాగమణి, జంగం లక్ష్మి, వీరమ్మ పద్మ, మాజీ సర్పంచ్, దాసరి పుష్ప, జంగం పావని, శ్రీలత, గ్రామ మాజీ సర్పంచ్, బత్తిని సీతారాములు, ఏనుగ అంజిరెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కి ఓటు వేయాలని విస్తృతం ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్

సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం వైరా పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైరా ప్రజలందరి కోసం ప్రభుత్వాన్ని ఎదురించి పోరాడుతున్న సీపీఐ(ఎం) ప్రజలు ఆదరించాలని, ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, లక్ష్మీతులసి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాట విజయాలే సీపీఐ(ఎం) జెండా

- కార్మిక సమస్యల పైన అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాను
- నిరంతరం ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి
- ఖమ్మం సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



ప్రజా సమస్యలపై పోరాట విజయాలే సీపీఐ(ఎం) ఎన్నికల అజెండా అని, ఆ పోరాట వారసత్వం కలిగిన తనకు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని గాంధీ చౌక్ చౌరస్తా వద్ద బిల్డింగ్ వర్కర్స్ కార్మికులతో మాట్లాడుతూ.. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నాయన్నారు. వారు ఎప్పుడైన కార్మికుల, ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం) ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నేను గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సీపీఐ(ఎం)లో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు, కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని తెలిపారు. నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని తెలిపారు. మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని కోరారు. అలాగే, త్రీటౌన్ లోని ఎస్బీఐ ప్రధాన కార్యాలయం, జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్, డీసీసీబీ బ్యాంకు నందు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు జే వెంకటేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు, తుమ్మ విష్ణువర్ధన్, పిన్నింటి రమ్య, బండారు.రమేష్, సిఐటియు నాయకులు మధం శ్రీనివాసరావు, తుడుం ప్రవీణ్ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, త్రీ టౌన్ నాయకులు వాజినేపల్లి.శ్రీనివాసరావు, 31 వా డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి,,పత్తిపాక.నాగ ఎస్ కే సైదులు ,.ఖాసిం,శీలం.వీరబాబు,.బి.చౌదరి,పాపారావు, ఎస్ కె బాబు పోతురాజు జార్జి ఎస్.కె కాసిం సిబిటియు నాయకులు ఎర్ర మల్లికార్జున్ పావురాల నాగేశ్వరరావు సారంగి రమణ జంగం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి

- సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించండి
- వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు

నవతెలంగాణ-కల్లూరు



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే పేదలకు న్యాయం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు అన్నారు. బుధవారం కల్లూరు పట్టణంలో సత్తుపల్లి నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి కరపత్ర పంపిణీ చేస్తూ సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాల గురించి వివరిస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి మాచర్ల భారతిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ కార్యదర్శి ముదిగొండ అంజయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి వారంతా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల మాజీ కార్యదర్శి రెడ్యానాయక్, పెద్దతండా గ్రామ శాఖ అధ్యక్షులు బాణోతు మోహన్, మారెమ్మ గుడి డైరెక్టర్ బోడా శారద, బాణోతు హుస్సేన్, రాంబాబు, ముల్సూర్, రాజుతో పాటు



సుమారు 50 కుటుంబాల వారు పెద్దతండా పాత కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు.

కూసుమంచిలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కన్నెబోయిన రాజశేఖర్‌తో పాటు ముఖ్య నాయకులు దాసరి రవి, కన్నెబోయిన లింగరాజు తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. వారంతా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో బుధవారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయంలో పార్టీలోకి చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు.



దళిత జనోద్ధారకుడు తమ్మినేని

కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

దళితుల అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించిన వ్యక్తి, దళిత జనోద్ధారకుడు పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో గల దళిత వాడల్లో బుధవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ...దళిత వాడల అభివృద్ధి కోసం 2011 సంవత్సరంలో 76 రోజులపాటు, ఖమ్మం జిల్లాలో సైకిల్ యాత్ర చేసిన ఘనత తమ్మినేనికే దక్కుతుందన్నారు. ఆ యాత్ర ఫలితమే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం రావడం వలన దళితులకు అనేక సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. తమ్మినేని లాంటి వ్యక్తి చట్టసభల్లో ఉంటే అనేక దళిత సమస్యలు పరిష్కారామవుతాయని తెలిపారు. నిరంతరం దళితుల సంక్షేమం కొరకు పాటుపడుతున్న తమ్మినేనికి దళితులందరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెలుతురు పుల్లారావు, కుక్కల సైదులు, ఏపూరి వర కుమార్, బాసిపొంగు మధు, చింటూ, మహేష్, ప్రణీత్, విక్రం, ఉప్పలయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి..

పొంగులేటికి మద్దతుగా తిరుమలాయపాలెంలో ప్రచారం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు

నవతెలంగాణ - తిరుమలాయపాలెం

మానవత్వం లేని దుర్మార్గుడు కేసీఆర్ అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు వ్యాఖ్యానించారు. కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం కట్టబెట్టిన తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తిరుమలాయపాలెం మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులను స్మరించకపోవడమే కాకుండా వారి కుటుంబాలను ఆదుకోవాలని ఇంగిత జ్ఞానం కూడా కేసీఆర్‌కు లేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగిత బాగా పెరిగిపోయిందని, అవినీతి, అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, దోపిడీ, నిరంకుశ పోకడలు అధికమయ్యాయని మండిపడ్డారు. కెసిఆర్ తన కుటుంబ రాజకీయ ప్రయోజనాల కోసం సబండ వర్గాల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించారని వాపోయారు. ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, మిషన్ భగీరథ, హరితహారం స్కీముల్లో అవినీతి అక్రమాలపై నిలదీయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ 250 చదరపు గజాలు ప్రకటించింది కాబట్టి రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకు కతజ్ఞతగా ప్రజా తెలంగాణ కోసం ప్రతి ఉద్యమకారుడు తనవంతుగా 10 ఓట్లు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, నాయకులు భూక్యా రాంబాబు నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్, బట్టు రాజేందర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఇజ్రాయిల్, ఎస్డీ సైదా, పిడమర్తి రాజేశ్ , పెరుగు భిక్షం, బెల్లంకొండ నాగేశ్వరావు, యాదగిరి, చారి, సంగయ్య , సైదులు, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ

24,25,26 తేదీల్లో ఎన్నికల ప్రచారం

హాజరుకానున్న సీతారాం ఏచూరి, మాణిక్ సర్కార్, బృందాకారత్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లాలో సీపీఐ(ఎం) అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 24, 25, 26 తేదీలలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్‌లు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని, ఈ సందర్భంగా వివిధ మండలాలలో జరిగే రోడ్‌షోలు, బహిరంగ సభలలో పాల్గొననున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ 24వ తేదీ ఉదయం ఖమ్మం రోడ్‌షో, సాయంత్రం ముదిగొండలో జరిగే పబ్లిక్ మీటింగ్‌లోనూ, 26వ తేదీన సాయంత్రం కూసుమంచిలో జరిగే రోడ్‌షో, పబ్లిక్ మీటింగ్‌లోనూ, సీపీఐ(ఎం) ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి 25వ తేదీ సాయంత్రం 5 గం.లకు ఖమ్మం మంచికంటి హాల్‌లో జరిగే సదస్సులోనూ, అనంతరం పాలేరు నియోజకవర్గం ఎం.వెంకటాయపాలెంలో జరిగే రోడ్‌షో, పబ్లిక్ మీటింగ్‌లోనూ, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కారత్ 25వ తేదీ ఉదయం వైరాలో రోడ్‌షో, సాయంత్రం మధిర నియోజకవర్గం బోనకల్‌లో జరిగే పబ్లిక్ మీటింగ్‌లలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా ఆయన కోరారు.

ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను ఆదరించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతికి ఓటెయ్యండి

- సత్తుపల్లిలో సీపీఐ(ఎం) శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-సత్తుపల్లి



నిత్యం ప్రజా సమస్యలు, ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను ఆదరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు ప్రజలను కోరారు. బుధవారం సాయంత్రం సత్తుపల్లి సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కమ్యూనిస్టులను గెలిపించడం ద్వారా చట్టసభల్లో ప్రజల పక్షాన తమ గళాన్ని వినిపించి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారన్నారు. అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కమ్యూనిస్టులకే ఉంటుందన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో బలహీన పడటం వల్ల పాలకుల ఆడింది ఆట, పాడింది పాటగా సాగిపోతోందన్నారు. ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తున్న క్రమంలో ప్రభుత్వాలను నిలదీసే నాయకుడు చట్టసభల్లో లేకపోవడం దురదృష్టకరమన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడితే దేశం అధోగతి పాలవుతుందని మేథావులు సైతం మొత్తుకుంటున్నా ప్రజలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదన్నారు. నోట్‌కు ఓటు అంతరించి పోయేవరకు ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఇక్కడి ప్రజల గొంతును చట్టసభలకు తీసుకెళ్లేందుకు సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థిగా పోటీచేస్తున్న మాచర్ల భారతికి ఓట్లేసి గెలిపించాలని పాండురంగారావు కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, చావా రమేశ్, పాకలపాటి ఝాన్సీ పాల్గొన్నారు.

పెనుబల్లి : సీపీఐ(ఎం)ను గెలిపిస్తే ప్రజల పక్షాన శాసనసభలో ప్రజల గొంతుకు నవ్వుతారని సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి అన్నారు. బుధవారం పెనుబల్లి మండలంలోని ఉప్పల చిలక గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 ఏళ్ల పైగా ఏలిన కాంగ్రెస్, బూర్జువా పార్టీ అయిన బీఆర్ఎస్ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో విఫలమయ్యాయన్నారు. నేటికీ దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేసీఆర్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో నూటికి 80శాతంపైగా ఉన్న పేదలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. భవనపాలెం పార్థసారధి పురంలో గిరిజనులకు, దళితులకు పోడుహక్కు పత్రాలు అరకొరగా పంపిణీ చేశారని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారంలో ప్రస్తుత శాసనసభ్యులు విఫలమయ్యారన్నారు. జరగనున్న శాసనసభ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండలపాడు, లంకపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప్పల్ చిలకలో మహిళలు పెద్ద ఎత్తున పూలమాలలతో భారతికి నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, చెమట విశ్వనాథం, చలమాల నరసింహారావు, కండే సత్యం నాగమణి, ఎస్ఎఫ్ఐజిల్లా నాయకులు సాయి శేషు ప్రజా సంఘాలనాయకులు తడికమల్ల చిరంజీవి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాట ఫలితమే సీతారామ ప్రాజెక్టు

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



సీపీఐ(ఎం) పోరాట ఫలితమే నేడు సీతారామ ప్రాజెక్టు రూపకల్పన పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పాలేరు ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని రేఖ్యతండా, ఇస్లావత్ తండా, చంద్రు తండా, మహమ్మదాపురం, కుక్కల తండా, మేకల తండా, జోగులపాడు పలు గ్రామాలలో సీపీఐ(ఎం) ప్రచారానికి వచ్చిన నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సుమారు 4,660 కిలోమీటర్లు సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం పాదయాత్ర చేసి తెలంగాణ ప్రజలను చైతన్యవంతం చేశారని అన్నారు. సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారి జెండాలు మార్చే నాయకులు కావాలా... అనునిత్యం పేద ప్రజల కోసం పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేసే నాయకుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలి అన్నారు. తమ్మినేని వీరభద్రాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి వెంకన్న, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు అంకుడోత్ వెంకన్న, గుణగంటి రాజన్న, ఉబ్బనపల్లి శ్రీనివాస్, అశోకు శ్రీను, జిల్లా సీనియర్ నాయకులు జియావుద్దీన్, కొమ్ము శీను, అంగిరేకుల నరసయ్య, బింగ్ రమేష్, పప్పుల ప్రసాద్, వశపంగు వీరన్న, దాసరి మహేందర్, నీరుసుల వెంకటేశ్వర్లు, దొండెటి నిర్మల్ రావు, సైదులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

నాపై హత్యాయత్నం

- అవకాశం ఉంటే చంపాలని తుమ్మల యత్నాలు

- నా ఇంటిపై రాళ్లతో దాడి చేశారు..

- రిటైర్డ్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది తన ఇంటిపై దాడి చేశారని, అవకాశం ఉంటే చంపుదామని చూశారని రిటైర్డ్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు. ఈ మేరకు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాల్సిందిగా ఖానాపూరం హవేలీ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఖమ్మంలోని శ్రీరామ్ హిల్స్‌లో ఉన్న తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోసు మాట్లాడారు. మాజీ మంత్రి, ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు 20 రోజుల క్రితం తనను బెదిరించినట్లు తెలిపారు. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కుటుంబంతో 35 ఏళ్లుగా తనకున్న అనుబంధం దృష్ట్యా ఆయనకు ఎన్నికల్లో సపోర్ట్ చేద్దామని తాను ఉద్యోగ విరమణ తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు పువ్వాడ అజయ్‌కు అండగా ఉంటున్నానని, తనపై లేనిపోని ఆరోపణలు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం తన ఇంటిపై రాళ్లతో దాడి చేశారని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన చావా నారాయణరావు, కమర్తపు మురళి, మిక్కిలినేని నరేంద్ర, నాగుల్ మీరా, సాధు రమేష్ రెడ్డి, మందడపు మనోహర్ తన ఇంటి మీదకు వచ్చినట్లు తెలిపారు. పోలీసులు వచ్చి రక్షించారు కాబట్టి సరిపోయింది కానీ, లేదంటే అవకాశముంటే చంపివేయాలని తుమ్మల నాగేశ్వరరావు, అతని కుమారుడు యుగంధర్ ఆలోచనగా చెప్పుకొచ్చారు. ఓటమికి భయపడే తుమ్మల పిరికి చర్యలకు దిగుతున్నారని అన్నారు. ప్రజలంతా పువ్వాడ వెనుక ఉన్నారని, తుమ్మలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.విలేకరుల సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, శ్రీరామ్ హిల్స్ అసోసియేషన్ సెక్రటరీ మీసా రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు తూములూరి ప్రసాద్, బీ రెడ్డి సుజాతారెడ్డి, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

- ప్రచారంలో దూసుకుపోతున్న రాందాస్‌నాయక్

నవతెలంగాణ-కొణిజర్ల

వైరా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని పేర్కొన్నారు. బుధవారం వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా నాయకులు కార్యకర్తలు మహిళలు స్వాగతం పలికి పూలను చల్లుతూ, హారతులిచ్చి స్వాగతం పలికారు. సింగరాయపాలెం, అల్లీపురం, సిద్దిక్‌నగర్, మంగాపురం, తీగల బంజర, మేకల కుంట, సాలె బంజర, క్రాంతి నగర్, జంపాలనగర్, లక్ష్మపురం, రాంపురం, రామచంద్ర పురం, గుబ్బ గుర్తి, అంజనాపురం, గద్దలగూడెం, విక్రమ్‌నగర్, శ్రీనివాస్ నగర్, ఉప్పల చెలక, తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. మానిఫెస్టోలో పొందు పరచిన అన్ని పథకాలను అమలు చేస్తామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా పేదలకు అడుగు అడుగున అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ఈనెల 30 జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పైనే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, సూరంపల్లి రామారావు, గోసు మధు, వడ్డె నారాయణ అనుమోలు క్రిష్టార్జున్‌రావు, టీడీపీ మండలాద్యాక్షుడు తాతా సుధాకర్, కోసూరి శ్రీను, పరికపల్లి శ్రీను, మట్టా వెంకటేశ్వర్లు, సురభి వెంకటప్పయ్య, సీహెచ్.సురేష్, బానోత్ పద్మ రాయల పుల్లయ్య, మధన్, మహేష్ ,దామా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు కెప్టెన్ బంజరలో బ్రహ్మరథం

నవతెలంగాణ-కామేపల్లి

ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు కామేపల్లి మండల పరిధిలోని కెప్టెన్ బజరలో మాజీ సర్పంచ్ ఆరెం. రవి ఆధ్వర్యంలో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టి ఘన సన్మానం వినుత్న తరహాలో చేశారు. మండలపరిధిలోని కామేపల్లి, రామతిష్టాపురం, హరిచంద్రాపూరం, శ్రీరామ్‌నగర్, కెప్టెన్ బంజర, మద్దంలపల్లి, లాలియాతండా, జగన్నాధతండా, రేపల్లెవాడ, బాసిత్ నగర్ గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుపార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరారు. గిరిజన, ఆదివాసీ గిరిజనులు మేళతాళాలు, కోలాటంతో డ్యాన్స్‌లు వేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కసిగా బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పేందుకు ఉన్నారని గ్రామాలలో అభివృద్ధి చేసింది శూన్యమని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి చేపట్టి ప్రజలకు అండగా ఉంటామన్నారు. రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, టిపిసి రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఏపూరి మహేంద్ర కుమార్, వైఎస్ఆర్ టిపి ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు సుజాత, మంగీలాల్ కెప్టెన్ బంజారా మాజీ సర్పంచ్ ఆరెం. రవి, కామేపల్లి సర్పంచ్ అర్జున్ నాయక్, నారాయణరెడ్డి, గోపిరెడ్డి, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ సునీత లక్ష్మీనారాయణ, గబ్రు నాయక్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధారావతు బాలు, మళోతు రాంచందర్‌నాయక్, ఎల్‌హెచ్‌పీ రాష్ట్ర నాయకురాలు సుశీల బాయి, రాయల లక్ష్మయ్య, జర్పల రవిందర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే తండాలు పంచాయతీలుగా ఏర్పాటు

- తండాల అభివృద్ధికి నిధులు శూన్యం...
- పోడు భూముల హక్కు పత్రాలు కమ్యూనిస్టు పోరాటాల ఫలితమే...
- గ్రామగ్రామాన తమ్మినేనికి అపూర్వ స్వాగతం

నవతెలంగాణ-కూసుమంచి



సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే గిరిజన తండాలు గ్రామ పచాయతీలుగా ఏర్పాటు చేశామని, పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని దుబ్బ తండా, ఎర్రగడ్డ తండా, కొత్తూరు, నరసింహుల గూడెం, లోక్యతండ, కోక్య తండా, గంగబండ తండా, గ్రామాలలో తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మాట్లా డుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ సీపీఐ(ఎం), గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎన్నో ఏండ్లు ఎనలేని పోరాటాలు నిర్వహించాలని, తండాలను గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్లతో పోరాటాలు నిర్వహించిందని, ఆ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి గిరిజన తండాలను బిఆర్ఎస్ ప్రభుత్వం తండాలుగా పాటు చేయడం జరిగిందని, ఎర్రజెండా పోరాటంలో ఏ ప్రభుత్వాలైన దిగివచ్చి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిం దని, చేయకపోతే ప్రజా పోరాటాల ద్వారా ఆ ప్రభుత్వాల మెడలు వంచైనా ఫలితాలు సాధిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కరిం చడంలో, హక్కులు సాధించి ప్రజల తరపున నిలబడుతున్న, పార్టీ కమ్యూనిస్టు పార్టీలే అన్నారు.

తండాల అభివృద్ధికి నిధులు శూన్యం...

బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, ఆ తండాలకు నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫల మైందని, గిరిజన గ్రామపంచాయతీలకు కనీసం సొంత గ్రామ పరచాయతీ భవనాలు కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, తండాలలో రూములు అద్దెకి తీసుకొని గిరిజన సర్పంచులు పదవి కాలం ఎల్లదీస్తున్నారని, ఇలాంటి పంచాయతీలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటుందని, గిరిజనులను, గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులకు గ్రామ పరిపాలకులు సమావేశం ఏర్పాటు చేసుకోవటానికి కూడా జాగా కూడా లేని అద్దె భవనాలలో పరిపాలన సాగిస్తున్నారని, ఇలా సొంత భవనాలు లేకుండా గిరిజన సర్పంచ్లను అవమాన పరుస్తున్నారని, ఈ ప్రభుత్వాలకు గిరిజనులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

కమ్యూనిస్టు పోరాటాల ఫలితమే గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలు

గిరిజనులు తమ ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్న గిరిజనులపై ఈ ప్రభుత్వాలు. పోలీసులతో దాడులు చేయించి ఎన్నో అక్రమ కేసులను గిరిజనపై పెట్టి వారిని ఎన్నో ఇబ్బందులు గురి చేశారు. ఇలాంటి సందర్భంలో సిపిఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన హక్కులకై నిరంతరం పోరాటం చేస్తూ వారి తరపున ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు గిరిజన సంఘ నాయకులు జైలు జీవితం గడిపారు. ఇలాంటి ఎన్నో నిర్బంధాలను నిర్బంధాలను ఎదుర్కొని గిరిజనులకు పోడు భూములపై హక్కును కల్పిస్తూ వారికి పట్టాలను ఈ ప్రభుత్వాలు అందజేశాయి. కారణం గిరిజన ప్రజలపై ప్రజలపై ఈ ప్రభుత్వాలకు ఉన్న ప్రేమ ఏమాత్రం కాదు. నేడు గిరిజనకు పోడు భూముల పై గిరిజన ప్రజలకు హక్కు పత్రాలు అందజేశారంటే, ముమ్మాటికి సిపిఎం, గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగానే అని గుర్తు చేశారు.

సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రతి తండలో, గ్రామంలోనూ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. తమ్మినేని వీరభద్రం గ్రామ పొలిమేరలోకి రాగానే హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. యువకులు పూలమాలలు వేస్తూ హుషారుగా గ్రామగ్రామాలకూ, ఒక గ్రామం నుండి మరో ఒక గ్రామానికి కాలినడకన నడుచుకుంటూ తమ్మినేనికి ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రతి గ్రామంలోనూ ఆపుర స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్, మండల ఇంచార్జి బుగ్గవీటి సరళ, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, తోటకూరి రాజు, గన్యా నాయక్, కర్ణబాబు, లింగయ్య, గంగాధర్, వీరారెడ్డి, బాసు నాయక్, మజీ సర్పంచ్ ధనమ్మ, మాజీ సోషల్ సొసైటీ డైరెక్టర్లు వార్డు సభ్యులు, ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థులతోనే అభివృద్ధి

- కండవాలు మార్చే కమల్ రాజుని, బినామీ భట్టిని ఇద్దరినీ ఓడించండి
- ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్న నన్ను గెలిపించండి
- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతా
- సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-ఎర్రుపాలెం



మధిర నియోజకవర్గంలో 21 సంవత్సరాలు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలుగా బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్యలు ఎంతో అభివృద్ధి చేశారని, వారి తర్వాత నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోయిందని, తనను ఎంఎల్ఏగా గెలిపిస్తే ఆగిన అభివృద్ధిని వారి వారసుడిగా చేసి చూపెడతానని సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఎర్రుపాలెం మండల పరిధిలోని నరసింహపురం, రాజుపాలెం, నారాయణ పురం, వెంకటాపురం, జమలాపురం, రేమిడి చర్ల, రామాపురం, కొత్తపాలెం, ఎర్రుపాలెం, పెగళ్లపాడు, మీనవోలు, గ్రామాలలో బుధవారం ప్రచార రథం వెంట బైకులతో పెద్ద ఎత్తున విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పాలడుగుకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సభలలో పాలడుగు మాట్లాడుతూ కండవాలు మార్చినట్టు పార్టీలను మార్చే కమల్ రాజును, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి బినామీగా వ్యవహరిస్తున్న భట్టిని ఇద్దరిని ఓడించాలని ప్రజలకు విన్నవించారు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, బిల్డింగ్ వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ కార్మికులు తదితర సంఘాల తరఫున ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రభుత్వం నుండి అందవలసిన పలు రాయితీలు సిఐటియు తరఫున కల్పిస్తున్నానని, ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్నానని అన్నారు. అనుక్షణం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దళితుల, గిరిజనుల తదితర వర్గాల సమస్యల పైన నిత్యం ప్రభుత్వాలతో పోట్లాడే నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కమిటీ కార్యదర్శి దివ్వెల వీరయ్య, సిఐటియు నాయకులు రాజారావు, వంగూరి రాములు, గౌర్రాజు రాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి సీపీఐ(ఎం)లో చేరిక

మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పోతిమర్తి మాధవరావు పాలడుగు భాస్కర్ సమక్షంలో సిపిఎంలో చేరారు





పిట్టల అర్జున్‌ను అసెంబ్లీకి పంపించాలి

- అవకాశవాద పార్టీల అభ్యర్థులను ఓడించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-ములకలపల్లి

అవకాశవాద బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలని, అనునిత్యం ప్రజా సమస్యల కోసం ప్రశ్నించే గొంతు పిట్టల అర్జున్‌ను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తిమ్మంపేట, పోగళ్ళపల్లి, చౌటిగూడెం, ములకలపల్లి, మాదారం, పాత గంగారం, మూకమామిడి, గ్రామ పంచాయతీల ప్రజలు ఘనంగా పూలమాల వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభలో వామపక్షాల లేని లోటు కనబడుతోందని నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు పిట్టల అర్జున్‌ని గెలిపించాలని నియోజకవర్గ ప్రజలు ఆవకాశం కల్పించాలని అన్నారు. నియోజకవర్గంలో పోడు భూముల సమస్యలలో పార్టీ కార్యకర్తలపై ప్రజలపై ప్రభుత్వం కేసులు పెట్టించి జైలుకు పంపించిందని అనేక పోరాటాల ఉద్యమాల ద్వారానే పోడు భూములకు పట్టాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసం పూరితమైన హామీలను నమ్మకండి ఓడ దాటే వరకు వాడ మల్లయ్య ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్న చందంగా వ్యవరిస్తాయని అన్నారు. మన జీవితల్లో వెలుగులు నిండాలి అంటే మన పిల్లల భవిష్యత్తు మారలి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అర్జున్‌ను అసెంబ్లీకి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరీ నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, నిమ్మల మధు, పోడియం వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, గోపగాని లక్ష్మీ నర్సయ్య, వర్సా శ్రీరాములు, మంచాల సారయ్య, అమల, పద్దం తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ప్రచార హోరు... కాంగ్రెస్, బీఆర్ఎస్ బేజారు

- పట్టణంలో అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృత ప్రచారం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కామ్రేడ్ కారం పుల్లయ్య గెలుపు కోసం పార్టీ శ్రేణులు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య భద్రాచలం పట్టణంలో డోర్ టు డోర్ వెళ్లి ఓటర్లను కలిసి తనకు సహకరించాలని, సీపీఐ(ఎం)కు ఓటు వేయాలని కోరారు. పట్టణంలోని వ్యాపార వర్గాలను కలిసి తనను ఆశీర్వదించాలని అసెంబ్లీకి పంపించే విధంగా కృషి చేయాలని అభ్యర్థించారు. పుల్లయ్య ప్రచారానికి విశేషమైన ఆదరణ లభిస్తుంది. ఇప్పటికే అన్ని బూతులలోని ఓటర్లను రెండు పర్యాయాలు సీపీఐ(ఎం) కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు. పట్టణంలో మనుబోతుల చెరువు కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన స్ట్రీట్ మీటింగ్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ హాజరై మాట్లాడారు. భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం అభివృద్ధికి ఇసుమంత కూడా భాగస్వామ్యం లేని పార్టీలు నేడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారని ప్రజలు వారిని నిలదీయాలని అన్నారు. నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందని అన్నారు. గడిచిన 35 ఏండ్ల కాలంలో పార్టీ ప్రజా ప్రతినిధులు చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ పార్టీ అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. ఈ ప్రచార క్యాంపెయిన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బుక్యా రమేష్, ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి.సంతోష్ కుమార్, యన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, యు.జ్యోతి, లక్ష్మి కాంత్, ఏస్ డి.ఫిరోజ్, జీవనజ్యోతి, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, రత్నం, చేగుండి శ్రీనివాస్, సత్య, ఎస్ లక్ష్మి, పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు... అదే నా విజయం

రూ.30 వేల కోట్లతో ఊహించని ప్రగతి సాధిస్తా

- అభివృద్ధి సంక్షేమాన్ని తట్టుకోలేక పసలేని ఆరోపణలు
- కాంగ్రెస్ వాళ్ళని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- ప్రజాసేవకే నా జీవితం అంకితం
- నవతెలంగాణతో విప్ రేగా ముఖాముఖి

నవతెలంగాణ-మణుగూరు



పినపాక శాసన సభ ఎన్నికల్లో ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించి శాసనసభ్యులుగా గెలిపించి చట్ట సభలకు పంపించారు. ఏజెన్సీ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు అందించాను మూడవసారి గెలిపిస్తే ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని, రూ.36 వేల కోట్లతో అభివృద్ధి పనులు, నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఊహించని ప్రగతి సాధిస్తానని రేగా కాంతారావు అన్నారు. బుధవారం నవతెలంగాణతో ముఖాముఖి మాట్లాడుతూ కేసీఆర్, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులతో ని యోజకవర్గాన్ని ఇప్పటికే రాష్ట్రంలో మోడల్ నియో జకవర్గంగా తీర్చిదిద్దానని చెప్పారు. గతంలో గెలిచిన శాసనస ్భ్యులు ఇంటి ముందు రోడ్డు కూడా వేయి ంచుకోలేక ్పోయారని విమర్శించారు. ఈసారి గెలిపి స్తే ప్రజల కష్టాల సుఖాల్లో పాలుపంచుకుంటూ అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా చేస్తానని అన్నారు.

ప్రచారంలో జనం నుండి వస్తున్న స్పందన ఎలా ఉంది?

పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాలలో అన్ని గ్రామ పంచాయతీలలో ఏ గ్రామానికి వెళ్ళినా జనం నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుంది. ప్రచార సభలకు జనం వేలాదిగా తరలివస్తున్నారు. బీఆర్ఎస్‌తోనే తమకు భరోసా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. ఆశీర్వదిస్తున్నారు. ఈసారి గెలిపించేలా అన్ని వర్గాల ప్రజలు నాకు అండగా నిలుస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై నమ్మకం లేకనే భారీ సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. లక్ష్మీపురంలో నిర్వహించిన కేసీఆర్ సభకు సుమారు 70 వేలు పైగా ప్రజలు స్వచ్ఛందంగా హాజరై నన్ను ఆశీర్వదించారు.

ప్రాధాన్యత అంశాలు ఏమిటి ?

విద్యా, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత, ప్రతి ఎకరాకు నీళ్ల అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్లు శంకుస్థాపనలు జరిగినవి. గోదావరి, ఇతర నదులపై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణాలు కొనసాగుతున్నవి. పినపాక నియోజకవర్గంలో పీజీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలను తీసుకువస్తాను. ఇరిగేషన్ ప్రాజెక్టును పులుసు బొంత సాధిస్తాను. సీతారామ ప్రాజెక్టు, సీతమ్మసాగర్ వలన పినపాక నియోజకవర్గానికి బహుళార్థక సాధక ప్రయోజనాలు చేకూర్తున్నాయన్నారు. 100 పడకల ఆసుపత్రిని 350 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి, మరిన్ని సౌకర్యాలను మెరుగుపరుస్తాము.

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమిటి?

రాహుల్ గాంధీ బీఆర్ఎస్ పార్టీని కూకటివేళ్లతో పికిలిస్తామని మాట్లాడడం ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు. పినపాక నియోజకవర్గంలో డబ్బుల సంచులతో వచ్చిన పారాషూట్ నాయకులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చారు. ప్రాథమిక సభ్యత్వం లేని వారికి టికెట్ ఇవ్వడం వలన సుమారు 20 సంవత్సర కష్టపడి పనిచేసిన గురజాల గోపి లాంటివాళ్ళు పార్టీ వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

కాంగ్రెస్ పాలన ప్రజలకు శ్రీరామరక్ష...

- సాంబశివరావును అధిక మెజార్టీతో గెలిపించండి
- కార్లు...సింహాలు మనకొద్దు హస్తం...కంకి కొడవలి ముద్దు
- కొత్తగూడెం రోడ్ షోలో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి

నవతెలంగాణ-కొత్తగూడెం



కాంగ్రెస్ పాలన ప్రజలకు శ్రీరామరక్ష అని, కార్లు...సింహాలు మనకొద్దని, హస్తం, కంకి కొడవలి ముద్దని, ధరణి పోర్టర్ దళితుల భూములను దోచుకునేందుకే ఉపయోగపడుతుందని, కొత్తగూడెం అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్, టీజేఎస్, వైయస్సార్ టీపీలు బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారీటితో గెలిపించాలని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి ప్రజలను కోరారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని పెద్ద బజార్ నందు నిర్వహించిన రోడ్ షోలో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఓటర్లను కూనంనేనిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బీసీ వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్ధ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బ్రతుకులను మనమే పాడు చేసుకోవద్దు అని ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటన 2014 నుండి 18 వరకు చూసామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసని తెలిపారు. పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, నాగ సీతారాములు, ఆంతోటి పాల్, తోట దేవి ప్రసన్న, డాక్టర్ శంకర్ నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాష, ఏఐటీయూసీ నాయకులు గెద్దాడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు, హమాలి సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తరాల రాజు, మల్లయ్య దళిత సంఘాల నాయకులు శ్రీను, పరమేష్, హనుమంతు ప్రజలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నతెలంగాణ-భద్రాచలం రూరల్



పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్ అయిన ఉద్యోగులను ఆయన కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలను రిటైర్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే ముందు ఉంచారు. ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తప్పకుండా పెన్షనర్ల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు జి.భూషణ్ రావు, కార్యదర్శి జి.వెంకన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎంఏ ఖాదర్, అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ



డబ్బు-అహంకారాన్ని ఓడించి
సీపీఐ(ఎం)ను గెలిపించండి

- ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడడానికి సిద్ధం
- ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలి
- జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
- మండలంలో భారీ ర్యాలీ, ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసం వెంపర్లాడుతూ అధికారాన్ని చేజిక్కించుకొని ధనవంతులుగా మారి అహంకారంతో బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న వారిని ఓడించి, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడటంలో సిద్ధంగా ఉండే సీపీఐ(ఎం) ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి, ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇల్లందుకు ఉన్న చారిత్రాత్మక నేపథ్యాన్ని విస్మరించి కొందరు స్వార్ధపరులు గెలిచిన తర్వాత ఇల్లందును స్వార్థ రాజకీయాలకు నిలయంగా మార్చారని అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు బీఆర్ఎస్ అభ్యర్థులేనని అన్నారు. వారు గెలిచిన తర్వాత అధికార పార్టీలోకి ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి కోసమే మారుతున్నామని చెప్పి గెలిసిన ప్రజలను మోసం చేసి వారి అభివృద్ధి కోసమే అధికారాన్ని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఇల్లందు ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఏ మాత్రం కృషి చేయని కనకయ్య, హరిప్రియలకు ప్రజలు మరోసారి అవకాశం కల్పిస్తే ప్రజలు మరోసారి మోసానికి గురికాక తప్పదని వారన్నారు.

అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ... బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన, గార్ల మండలంలో బైరటీస్, పోడు భూముల సమస్యల పరిష్కారం, రోళ్ళపాడు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం పెద్ద చెరువుకు నీరు అందించడం వంటి సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధితో పాటు, నియోజకవర్గ స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కార పోరాటంలో ముందుండే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రజలు ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ విధానాల గురించి బాధ్యతాయుత చర్చలు లేవని కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల సమస్యలు ప్రజా ప్రయోజనాల కోసం గొంతెత్తగలరని తెలిపారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, సిఐటీయు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజమౌళి, హరినాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధు, పీఎస్ఎం జిల్లా కన్వీనర్ నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ వెంకన్న, బుర్ర స్వామి, నరేందర్, సుమన్, పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, సీఐటీయూ మండల కార్యదర్శి వెంకన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి చంటి, నాయకులు తోట శ్రీను, అంగిరేకుల నాగేశ్వరరావు, మోహన్, రమేష్, నన్నేసాహెబ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్

నవతెలంగాణ-మణుగూరు



శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. పట్టణంలో విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. రోడ్డుపైన హెల్మెంట్ లేకుండా సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఆపి పుష్పగుచ్చం ఇచ్చి, మీ కుటుంబాలు మీకోసం ఎదురు చూస్తూ ఉంటాయని భార్యాచ పిల్లలు మీ మీద ఆధారపడి ఉన్నారని ప్రయాణికులకు పిల్లలు చైతన్యం కలిగించారు. వాహనం నడిపే ప్రతివారు హెల్మెంట్, సీట్ బెల్ట్‌ను ధరించాలని వినయపూర్వకంగా వేడుకొన్నారు. రోడ్లమీద అతివేకంగా వెళ్లకూడదని జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట రోడ్డు దాటాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లల్లో చిన్ననాటి నుండి ట్రాఫిక్ రూల్స్‌ను పాటించేలా అవగాహన కలిగించాలని, తద్వారా వారు పెరిగి పెద్దవారైన తర్వాత వారు సరియైన ట్రాఫిక్ రూల్స్ ప్రకారం ప్రయాణం సాగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎం నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, స్వరూప రాణి, సాయి, స్నేహ, విద్యార్థులు పాల్గొన్నారు.

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party:
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	MACHARLA BHARATHI	SATHU PALLI (SC) - 116	MADHIRA COURT 19/2018 Pending	143, 448, 427, 186 R/W 149 IPC	Nill	Nill

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party:
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	PITTALA ARJUN	ASWARAO PETA (ST) - 118	First Addl. Judicial First Class Magistrate at Kothagudem 229/21 (PT, vide CC No.1392/21) Pending	188, 269, 270 R/w 149 IPC – PS: Aswaraopet	Nill	Nill
			First Addl. Judicial First Class Magistrate at Kothagudem 9/20 (PT, vide CC No.1179/22) Pending	341, 143, 283 R/w 149 IPC – PS: Aswaraopet	Nill	Nill
			First Addl. Judicial First Class Magistrate at Kothagudem 203/19 (PT, vide CC No.1169/22) Pending	143, 341, 506, R/w 149 IPC - PS: Aswaraopet	Nill	Nill
			First Addl. Judicial First Class Magistrate at Kothagudem64/ 20 (PT, vide CC No.1661/22) Pending	341, 143, 283 R/ w 149 IPC – PS: Aswaraopet	Nill	Nill



సంక్షేమంలో కొర్రీలు పెట్టిన బీఆర్ఎస్‌కు కొరివి పెట్టండి

• పాయం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఆళ్ళపల్లి

రాష్ట్రంలో నిరుపేద ప్రజలందరికీ అందాల్సిన సంక్షేమ పథకాల్లో కొర్రీలు పెట్టి కొన్ని వర్గాలకు చెందిన కొందరికి, అందులోనూ తమ పార్టీ ముఖ్య నేతలకే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఓటుతో తలకొరివి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆళ్ళపల్లి మండలంలో పాయం గెలుపే లక్ష్యంగా...టీజేఎస్, టీడీపీ, సీపీఐ మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత లాంటి పలు అభివృద్ధి-సంక్షేమ పథకాలపై స్థానిక మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య నేతృత్వంలో అనంతోగు, జిన్నెలగూడెం, తిర్లాపురం, ఆళ్ళపల్లి, పాతూరు, తదితర గ్రామాల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి పాయంను గెలిపించాలని మిత్ర పక్షాల నాయకులు కోరారు. రోడ్ షో లో భాగంగా ఆళ్ళపల్లి, మర్కోడు ప్రధాన కోడళ్ళలో పాయం మాట్లాడుతూ.. గెలిచిన వెంటనే నా హయాంలో మంజూరైన బట్టుపల్లి-మామకన్ను రోడ్డు, కిన్నెరసాని వంతెన అసంపూర్తి పనులను ముందుగా పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పడిగ సమ్మయ్య, మొహమ్మద్ అతహార్, కరకపల్లి సుధాకర్, వాసం శ్రీకాంత్, ముత్తిలింగం, నరెడ్ల వెంకన్న, సదానందం, సాబీర్, పర్వీన్, సునిత, సుశీల, నర్సమ్మ, వసంతరావు, నర్సింహారావు, అగ్ని, భరత్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గి కృష్ణ గెలుపు పేద బడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి మలుపు



నవతెలంగాణ-ఇల్లందు

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ బుధవారం నెహ్రూ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నబి పాల్గొని మాట్లా డుతూ పేద బడుగు బహీన వర్గాల ప్రజలు, కార్మిక వర్గ రక్షణ కోసం సీపీఎం పార్టీ పనిచేస్తున్నారని పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తారని అన్నారు. ఈ ప్రచారంలో మన్యం మోహన్ రావు, మమత, కాంత, ఆర్‌బీ జే.రాజు, సువార్త తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి : కోయగూడెం ఓసి భూ నిర్వాసితుల సమస్యల పై పోరాడిన సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి క్రిష్ణను గెలిపించాలని పార్టీ ఇల్లందు డివిజన్ నాయకులు వజ్జ సురేష్ కోరారు. మండలంలోని బుధవారం కోయగూడెం, దంతెలతండ, ఇప్పల తండ, బావోజితండ, రావులపాడు గ్రామాల్లో విస్తృతంగా కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, పూనెం స్వామి, వార్డు మెంబర్ పూనెం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధి గల పశువులకు చికిత్స



నవతెలంగాణ-టేకులపల్లి

పశుగణ అభివృద్ధి సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని కొప్పురాయి గోపాలమిత్ర కేంద్రంలో ఏర్పాటు చేసిన గర్భకోశ వైద్య శిబిరంను మండల పశు వైద్యాధికారి డాక్టర్ వేమూరి సంతోష్ బుధవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 22 గర్భకోశ వ్యాధి గల పశువులకు చికిత్స అందించారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ పద్ధతి ద్వారా పశువులలో గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 30 లేగ దుడలకు నట్టల నివారణ మందు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్, గోపాలమిత్రాలు భాస్కర్, వెంకటేశ్వర్లు, అన్వేష్, సిబ్బంది ప్రవీణ్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జలగం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

ఉమ్మడి రేగళ్ళ గ్రామ పంచాయతీలో జలగం గెలుపు కోసం మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, మాజీ పెద్దమ్మ తల్లి గుడి బోర్డ్ మెంబెర్, మాజీ, తాజా వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, జలగం అభిమానులు ప్రచారం చేపట్టారు. సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



Format C-2

(for political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	BHUKYA VEERA BHADRAM	WYRA(ST) - 115	II Addl. JFCM, Khammam 79/2007, (CC NO.227/18) Pending	447, 448, 149 IPC, Section 3 and 4 of Land grabbing act PS: Khanapuram haveli	Nill	Nill

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	THAMMINENI VEERA BHADRAM	PALAIR-113	Judicial First Class Magistrate at Nidamanoor, Nalgonda District 76/2017 (Case in PT vide CC No.37/ 2019) Pending	143, 188, 341 R/W 149 IPC PS: Vijayapuri(T)	Nill	Nill
			2-Addl. Judl. Magistrate of first class, Bhuvanagiri 230/2017 (PT vide CC No 1329/17) Pending	341,118 IPC PS: BHONGIR Town	Nill	Nill

గెలుపు, ఓటములపై ఉత్కంఠ

- అంతు చిక్కని ఓటరు నాడి



నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల వార్‌కు వారం రోజులు మాత్రమే సమయం ఉంది. ఎన్నికల సమయం సమీపిస్తున్న వేళ ఆయా ప్రధాన రాజకీయ పార్టీలు పోటా పోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయా పార్టీల ముఖ్య నేతల సభలు సమావేశాలు, రోడ్ షోలు కార్నర్ మీటింగ్‌లతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం హీటెక్కింది. భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ప్రధానంగా సీపీఐ(ఎం) కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బిఎస్పి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్రులు పోటీలో ఉన్నారు. సిపిఐ(ఎం), కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న త్రిముఖ పోటీలో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

గెలుపోటముల పై ఉత్కంఠ : భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ఎన్నికల బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటముల పై ఉత్కంఠ నెలకొంది. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే తమకు ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని. కార్మికులు, కర్షకులు, వ్యాపారస్తులు ఉద్యోగులు, విద్యావంతులు, నిరుద్యోగులు, గిరిజన గిరిజ నేతరులు తమ వెంటే ఉన్నారని ఎన్నికల ప్రచారంలో వారి ఆదరణ చూస్తే తాను సునాయాసంగా గెలుపొందుతానని ధీమాతో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య రెట్టింపు ఉత్సాహంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య సైతం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు , రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవితో పాటు భద్రాద్రి సమగ్ర అభివృద్ధి చేస్తాను అంటూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ గెలుపు ధీమాతో దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు సైతం ప్రజా వైద్యుడిగా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందించిన వైద్య సేవలతో పాటు స్థానికుడిని విద్యావంతుడిని అయిన నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే తన గెలుపుతోనే భద్రాచలం అభివృద్ధి చెందుతుంది అంటూ గెలుపు దీమపై ఉన్నారు.

అంతు చిక్కని వాటర్ నాడి : ఈ దఫా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ నాడి అంతు చిక్కడం లేదు. అధినాయకులే రోజుకో కండువా కప్పుకుంటున్న సందర్భం కనబడుతున్న నేటి రాజకీయాల్లో ఓటర్లు సైతం ఏ రాజకీయ పార్టీ పక్షాన నిలబడుతున్నారు అనేది ప్రశ్నగానే మిగిలింది.



మామ గెలుపు కోసం కోడళ్ళు ప్రచారం

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన



నవతెలంగాణ-పాల్వంచ

ఎన్నికల్లో మామ గెలుపు కోసం కోడళ్ళు ప్రచారం నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలిపించాలని పాల్వంచ కేటీపీఎస్ 5, 6 స్టేజీల వద్ద కేటీపీఎస్ ఉద్యోగస్తులను కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమాకు కారు గుర్తుపై ఓటు వేయాలని వనమా కోడళ్ళు బేబీ సరోజినీ, సుజాత, మనవరాళ్లు డాక్టర్ వనమా అలేఖ్య, వనమా హర్షిని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం మొదటి నుంచి పోరాడిన వ్యక్తి వనమా వెంకటేశ్వరరావుని కేటీపీఎస్ ఐదు, ఆరు, ఏడోదశ నిర్మాణం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేశారని అన్నారు. వనమాను గెలిపిస్తే మరో విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం చేస్తారని అన్నారు.

అదేవిధంగా వనమాను గెలిపించాలని చందు నాయక్ బృందం బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా నారాయణరావుపేటలోని సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి గ్రామ పెద్ద మనుషుల్ని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భూక్యా చందు నాయక్ బృందం, నాగరం ఉపసర్పంచ్ చందు, మల్లెల మనోహర్, అజ్మీర హీరోలాల్, పెద్ద సత్యం, జెట్టి, భార్గవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన చింతా నాగరాజు

కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు చింతా నాగరాజు చేరారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు, ఎడవల్లి కృష్ణ, కాంపల్లి కనకేష్, భూక్యా చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence (s)& punishment imposed
1	YERRA SRIKANTH	KHAMMAM - 112	Addl JFCM, Khammam 223/2020 (PT VIDE CC 1760/20) Pending	188, 269,270 IPC R/W SEC.3 OF EPIDAMIC DISEASES ACT 1897	Nill	Nill
			Addl JFCM, Khammam 225/2020 (PT VIDE CC 1761/20) Pending	341, 188, 269, 270 IPC and sec.3 of Epidemic Diseases Act 1897 - PS: KHAMMAM 1T	Nill	Nill
			Addl JFCM, Khammam 288/2020 (PT VIDE CC 3090/20) Pending	341, 188, 269, 270 IPC and Sec.3 of Epidemic Diseases Act 1897 - PS: KHAMMAM 1T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 298/2020 CHARGED ON 21.07.2020 CC NO.3063/2020 PT Pending	188, 269, 270 IPC, SEC3 OF E.D. ACT 1897 – PS: KHAMMAM 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 388/2020 CHARGED ON 23.03.2021 CC NO.918/2020 PT) Pending	143, 188, 269, r/w 149 IPC SEC.3 OF E.D. ACT 1897 - PS: KHAMMAM 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 475/2020 CHARGED ON 30.01.2021 CC NO.404/2020 PT) Pending	143, 147, 447, 427, r/w 149 IPC. SEC 3 OF PDPP ACT - PS: KHAMMAM 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 434/2018 CHARGED ON 15.12.2018 CC NO.72/2019 PT) Pending	171G, r/w 34 IPC - PS:Khammam 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam119/2017 (CASE IS PT VIDE CC NO.563/19) Pending	501, 505 r/w 34 IPC - PS:Khammam 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 453/2019 B/O ON 20.12.2019 Pending	151 Cr.PC	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 190/2008 BIND OVER Pending	151 Cr.PC	Nill	Nill

▸ మిగతా 11లో...

రాబోయేది నవతెలంగాణ ప్రభుత్వం

కాంగ్రెస్ తుఫాన్‌లో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం

- మంత్రి పువ్వాడ అజయ్ అరాచకాలకు సమాధానం చెబుతాం
- ఎమ్మెల్యే మెచ్చా పై తీవ్ర విమర్శలు
- విలేకర్ల సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి



నవతెలంగాణ-దమ్మపేట

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి స్పష్టం చేశారు. బుధవారం దమ్మపేట మండలంలోని నాచారం గ్రామంలో ఎల్లిన మురళీ ఇంటి వద్ద విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రేణుక మాట్లాడుతూ కుంగిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్ భగీరధ డొల్లతనం ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కేసీఆర్, కేటీఆర్ గారడీ మాటలు కాలం చెల్లబోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 10 కి 10 అసెంబ్లీ స్థానాలలో గెలిపించడానికి ప్రజలు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఏ వర్గాన్ని విడవకుండా అన్ని సామాజిక వర్గాలను హింసించి అరాచకాలను పెంచి పోషించారని, ఖమ్మంజిల్లాలో రైతులకు బేడీలు వేసి నడి రోడ్డున రైతులను నడిపించిన బీఆర్‌యస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని, మంత్రి అజయ్‌కు సరైన సమాధానం చెబుతామని పేర్కొన్నారు. ఐటీ రంగానికి దేశ వ్యాప్తంగా పునాది వేసింది మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ అని, త్యాగాల కుటుంబానికి మరో పేరు గాంధీ కుటుంబమే అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జెండాలు ఈ ప్రాంతంలో కనబడటంతో నాకు చాలా సంతోషం కలిగిందని గతంలో ఎన్‌టీ రామారావు తెలుగుదేశం పార్టీలో ఉన్న ఏకైక మగాడు రేణుకా చౌదరి అని ఆయన కితాబు ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్‌టీ ఆర్ స్ఫూర్తితోనే ఇప్పటికీ పలు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానని అన్నారు. దమ్మపేట మండల ప్రాంతంలో పర్యటిస్తూ ఉంటే గత ఎన్నికల్లో తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడిగా కలిసి మెచ్చాను గెలిపిస్తే అశ్వారావుపేట నియోజకవర్గానికి మొండి చేయి చూపించి బీఆర్ఎస్‌లో చేరి ప్రజలకు చేసింది శూన్యం అని మెచ్చా పై తీవ్ర విమర్శలు చేశారు. అనంతరం నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణతో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొని జారె ఆదినారాయణను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మొగళ్ళపు చెన్నకేశవరావు, ఆలపాటి రామచంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు యం.డి వలీపాషా, కోటగిరి సత్యం బాబు, ఎల్లిన రాఘవరావు, వాసం శ్రీను, చంద్రశేఖర్, కాంగ్రెస్‌పార్టీ, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాల పరిశీలన

- రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్

నవతెలంగాణ-మణుగూరు



పినపాక నియోజకవర్గం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎం యంత్రాల రాండమైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గం అబ్జర్వర్ హరి కిషోర్ సమక్షంలో నిర్వహించినట్టు నియోజవర్గం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. అనంతరం మణుగూరు డిగ్రీ కాలేజీలో జరుగుచున్న నియోజవర్గం అసెంబ్లీ ఎన్నికల సిబ్బంది శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి ఈవీఎంల పై సూచనలు చెప్పారు. ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిపించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణకు వచ్చిన వారందరితో రాజకీయ పార్టీల ముందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయించినట్టు ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-దమ్మపేట



మండలంలోని ఎర్రగుంపు గ్రామం నుంచి తాటి చందు, తాటి పోతురాజు, ఆదివాసీ నాయకులు కొర్సా వెంకటేష్, సోయం వీరభద్రం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీనీ వీడి 30 కుటుంబాలు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు.

జెండాలు మార్చిన వారికి బుద్ధి చెప్పండి

న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య

నవతెలంగాణ-ఇల్లందు

అభివృద్ధి పేరుతో జెండాలు మార్చి ప్రజలను మాయ చేసిన వారిని ఈఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ ఆవునూరి మధు, న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఝాన్సీ, జేవీ చలపతిరావు నియోజకవర్గ ఎన్నికలకు కన్వీనర్ జె.సీతారామయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలో రోడ్డు షో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 3000 మంది పాల్గొన్నారు. రోడ్ షోలో అరుణోదయ సంస్కృతిక కళారూపాలు విశేషంగా ప్రజలను ఆకట్టుకున్నాయి.



పిట్టల అర్జున్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-దమ్మపేట

అశ్వారావుపేట నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. బుధవారం అర్జున్ విజయాన్ని కాంక్షించుతూ మండలంలోని పెద్ద గొల్ల గూడెంలో రావులశోబన్ బాబు ఇంటి వద్ద జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పుల్లయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటి వద్దకే తపాలా సేవలు

- డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఐపీఓ సుచెందర్

నవతెలంగాణ-బూర్గంపాడు

పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వి నియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందని, ఇంటి వద్దకే పోస్టల్ సేవలను కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా తీసుకొని వస్తుందని పోస్టల్ ఐపీఓ సుచెందేర్ అన్నారు. బుధవారం బూర్గంపాడు సబ్ కార్యాల్యంలో ఆనందరావు సబ్ పోస్ట్ మాస్టర్ అధ్యక్షతన పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండలం నుండి ప్రజలు హాజరయ్యారు. పోస్టల్ శాఖ ద్వారా అందించే సేవలను ఐపీఓ సుచెంధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సత్యనారాయణను సన్మానించారు. ఈ సమావేశంలో ఎంవోలు సుధీర్, పోస్ట్ మేన్ రాజేంద్ర, బూర్గంపాడు పోస్ట్ మాస్టర్ ఆనంద రావు, పోస్టల్ ఉద్యోగులు సరస్వతి, అరుణ, కల్పన, స్నేహ, మౌనిక, పుల్లయ్య, చిట్టి బాబు, కళ్యాణ్, అంజి, పవన్, వంశీ, వినయ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

వనమా విజయం కాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి



చాతకొండ గ్రామపంచాయతీ డ్రైవర్స్ కాలనీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు విజయాన్ని కాంపిస్తూ గడపగడపకు కార్యక్రమంలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ టైల్స్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-జూలూరుపాడు



జులురుపాడు మండలంలో ఎస్ఆర్ టైల్స్ షాప్‌ను వైరా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యల్లంకీ సత్యనారాయణ, మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చావా వెంకట్ రామారావు, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుద్దుకూరి నాగేశ్వరరావు, నాయకులు దుద్దుకూరి క్రిష్ణ ప్రసాద్, సాయిల నాగేశ్వరరావు, మెదుగు రామకృష్ణ , శిరంశెట్టి రామారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

10వ పేజీ తరువాయి...

			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 392/2020 (B/O ON 09.08.2020, Pending	151 Cr.PC - PS:Khammam 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 565/2020 (B/O ON 10.12.2020, Pending	151 Cr.PC - PS:Khammam 2T	Nill	Nill
			Fist Addl Judicial Magistrate of first class AT Khammam 379/2021 (B/O ON 02.09.2021, Pending	151 Cr.PC - PS:Khammam 2T	Nill	Nill



ప్రభుత్వ మెడలు వంచి పథకాలు

అమలు చేయిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- పార్టీలు మారే వారికి సీపీఐ(ఎం)ని విమర్శించే అర్హత లేదు
- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు
- సీపీఐ(ఎం) అభ్యర్థి వీరభద్రంకి ఘన స్వాగతం



నవతెలంగాణ-కొణిజర్ల

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ పార్టీలో చేరి స్వంత ప్రయోజనలకే పరిమితమౌతారని, అదే సీపీఎం నుంచి పోటీ చేస్తున్న భూక్యా వీరభద్రంని గెలిపిస్తే ప్రభుత్వం మెడలు వంచి ప్రభుత్వం నుంచి పేదలకు, రైతులకు, కార్మికులకు అందే సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అమలు చేయిస్తాడాని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని బస్వాపురం నుంచి ఉదయం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గోపవరంలో జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ సీపీఎం మాజీ ఎమ్మెల్యేలు బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటనర్సయ్య, రావెళ్ల సత్యం, కుంజా బొజ్జి, సున్నం రాజయ్య, తమ్మినేని వీరభద్రంలు ప్రజలకు అందించిన ఆదర్శవంతమైన పరిపాలన సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రంని గెలిపిస్తే అదే తరహా పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అవినీతి ఆక్రమాలు లేని పరిపాలన కమ్యూనిస్టులతోనే సాధ్యమౌతుందన్నారు. అదే విధంగా రైతులు, అసంఘటిత కార్మికులు, నిరుద్యోగులు, అణగారిన వర్గాల సమస్యలపై నిత్యం పోరాడేది... పోరాటాలు, ఆందోళనలు, జైలు జీవితాలు సైతం గడిపేందుకు వెనకడుగు వేయంది ఒక్క సీపీఎం మాత్రమేనన్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ డబ్బులకు అమ్ముడుపోతూ పబ్బం గడుపుకునేందుకు పూటకో పార్టీ మారే నాయకులు ఎర్రజెండాని విమర్శించే అర్హత లేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో పార్టీలు మారుతున్నామని అమాయక ప్రజలను నమ్మబలికి వాళ్ల స్వంత అభివృద్ధి చూసుకుంటూ కాలం వెళ్లబోసుకుంటున్నారని ఆరోపించారు. గోపవరంలో ఎర్రజెండా సీపీఎంను అణిచివేయాలి చూస్తే గ్రామంలో వీస్తున్న సీపీఎం గాలిలో కొట్టుకపోవడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నాకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజల కోసం పనిచేస్తా, ఇదే ఎర్రజెండాలోనే ఉంటా మీ సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. పెద్దమునగాల, చిన్నమునగాల, పాత కాచారం, కొత్త కాచారం, పెద్దగోపతి, అనంతారం, చిన్నగోపతి, రాజ్యతండా, అమ్మపాలెం ఎన్నికల ప్రచారానికి వచ్చిన భూక్యా వీరభద్రంకు ఆయా గ్రామాల్లో ఉన్న శాఖల సభ్యులు నాయకులు మహిళ నాయకులు పూలదండలతో హరుతులు పట్టి నుదుట తిలకదిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎ) సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల కమిటీ సభ్యులు దొడ్డపనేని క్రిష్ణార్జున్‌రావు, మంగా చెన్నారావు, అన్నారాపు వెంకటేశ్వర్లు, డాక్టర్ బోయినపల్లి శ్రీనివాస్‌రావు, హనుమంతరావు, కనపర్తి గిరి, తాళ్లపల్లి విజయ, మంగా కవిత, విజయబాయి తదితరులు



ప్రతి గడపకూ వచ్చా... ప్రతి గుండెనూ తాకా

- నిత్యం ప్రజలతోనే ఉన్నా
- పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు నియోజకవర్గంలో ఈ ఐదేళ్ల కాలంలో ప్రతి గడపకు వచ్చానని, ప్రతి గుండెను తాకానని, నిత్యం ప్రజలతోనే ఉన్నానని, ప్రజలు నాతోనే ఉంటారని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెం, ఖమ్మంరూరల్ మండలంలోని కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, సాయినగర్ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలెవరూ కొట్లాటలు, పంచాయతీల జోలికి వెళ్లకుండా కుటుంబాలు, పిల్లలు మంచిగా ఉండాలన్నారు. కైకొండాయిగూడెంను అభివృద్ధి చేసి డివిజన్ స్వరూపాన్ని మార్చేస్తానని హామీ ఇచ్చారు. సామాన్య ప్రజల నుంచి ప్రతి కార్యకర్త వరకు అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. మున్నేరు వరద నుంచి ప్రజలను రక్షించేందుకు మున్నేరు వాల్ నిర్మాణం త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టి మట్టి రోడ్డు లేకుండా చేస్తామన్నారు. నిత్యం ప్రజలతో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే వారిని గెలిపించాలని కోరారు. ఎపుడూ ఈ ప్రాంత ప్రజల గురించి పట్టించుకోని నాయకుడు ఓట్ల కోసం వచ్చి మాయమాటలు చెబుతున్నాడని, అటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు వెంకన్న, లక్ష్మణ్ నాయక్, గుడా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఓడించేందుకు రూ.300 కోట్లు ఖర్చు

- మూడోసారి మోసపోకుండా కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి
- ఆరు గ్యారెంటీలు మొదటి క్యాబినెట్‌లోనే అమలు
- కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ- నేలకొండపల్లి

కెసిఆర్ అక్రమంగా దోచుకున్న డబ్బులతో రేవంత్ రెడ్డిని, తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగా రూ.300 కోట్లు పాలేరుకు తరలించినట్లు సమాచారం వచ్చిందని, ఆ డబ్బులు మీరు తీసుకుని ఓటు మాత్రం చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, కొత్త కొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, రామచంద్రపురం, సుర్దేపల్లి, చెన్నారం, మండ్రాజుపల్లి, బోదులబండ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులు పట్టి పూలమాలతో పొంగులేటికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను మొదటి క్యాబినెట్ లోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మూడోసారి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ముందుకు వస్తున్నాడని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ప్రతి పేదవాడికి సొంత ఇంటి స్థలంతో పాటు 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పురుగులతో కూడిన దొడ్డు బియ్యానికి బదులు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తామన్నారు. కల్యాణ లక్ష్మి కింద లక్షా 16 వేల రూపాయల నగదుతో పాటు తులం బంగారం ప్రతి ఆడపడుచుకు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించనున్నట్లు తెలిపారు. మొన్న ఓ మీటింగ్లో ఏడుస్తున్నట్లుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి నటించారని, రేపు కుటుంబ సభ్యులతో కూడా ఆ పని చేయిస్తారని, చివరకు సానుభూతి రూపంలో ఓట్లు పొందేందుకు ఎన్నికల నాడే గుండెపోటు వచ్చినట్లుగా నటించే డ్రామాకు తెరతీసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ప్రచారంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాస్‌రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఎంపీపీ వజ్జా రమ్య, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనరసయ్య, కడియాల శ్రీనివాసరావు, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, గూడవల్లి బ్రహ్మం, గుండా బ్రహ్మం, వల్లాల రాధాకృష్ణ, రేగూరి హనుమంతరావు, వజ్జా శ్రీనివాసరావు, దోసపాటి చంద్రశేఖర్, అనంతు కాశయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కుక్కల హనుమంతరావు, గరిడేపల్లి రామారావు, జంగం లక్ష్మీనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల పక్షపాతి

నియోజకవర్గం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-కొత్తగూడెం

బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల పక్షపాతి అని, న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం వంద కోట్లు కేటాయించిందని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం కోర్టులో న్యాయవాదులను కలుసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడారు. మీరందరూ నోబుల్ ప్రొఫెషన్‌లో ఉన్నారని, మీరు సోషల్ ఇంజనీర్లు, మీరు కోర్టు ఆఫీసర్స్, న్యాయాన్ని కాపాడటంకోసం నిరంతరము కృషిచేస్తుంటారని తెలిపారు. బీఆర్ఎస్‌కు మళ్ళీ అవకాశం కలిపిస్తే దానికి తోడుగా ఐదు వందల కోట్లకు పెంచటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. న్యాయవాదులకు 2018 నుండి రెండు లక్షల రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం జరిగిందని, తద్వారా అనేక మంది న్యాయవాదులు దానిని ఉపయోగించుకోవడం జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు హెల్త్ ఇన్సూరెన్స్ని ఐదు లక్షలకు పెంచడానికి కేసీఆర్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జూనియన్ న్యాయవాదులకు ప్రతినెలా ఐదు వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వడానికి, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు, న్యాయవాద వృత్తిలో మరణించిన న్యాయవాదులకు బార్ కౌన్సిల్ ఇచ్చే రూ.4 లక్షల డెత్ బెనిఫిట్స్‌తో పాటు ప్రభుత్వం కూడా రూ.4 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్ కలపటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఏపీపి పోస్టులకు జీ.ఓ.ను జారీ చేస్తుందని తెలిపారు. కొత్త ఏపిపి పోస్టుల కొరకు నోటిఫికేషన్ వెలువరిస్తారని తెలిపారు. నూతన న్యాయస్థానాలు, న్యాయమూర్తుల భవన సముదాయం కోసం హెడ్ ఆఫీస్ పక్కన 10 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని చెప్పారు. 2024 మార్చి బడ్జెట్‌లో అధునాతన భవన నిర్మానానికి శంకుస్థాపన చేస్తామని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, కోర్టు, లేబర్ కోర్టు, ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు చేసుకోవలసి ఉంది. దాని కోసం ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తాని హామీఇచ్చారు. ఈ నెల 30న జరగనున్న శాసన సభ ఎన్నికల్లో కారు గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎడవల్లి కృష్ణ, సీనియర్ న్యాయవాదులు మల్లెల ఉషా రాణి, లక్కినేని సత్యనారాయణ, గుండ్లపల్లి శేషగిరి, అనుదీప్, యుగంధర్, మహేష్, గాజుల రామూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

గంధసిరిలో పాలడుగు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని గంధసిరి,అమ్మపేట గ్రామాలలో బుధవారం రాత్రి కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రజా సమస్యలపై నిత్యం ఉద్యమించే పేదల పార్టీ సిపిఐ(ఎం) ఎన్నికల్లో గెలిస్తే ప్రజలకు అండగా నిలబడి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని



సిపిఐ(ఎ మండల మాజి కార్యదర్శి కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు టీఎస్ కళ్యాణ్,సినియర్ నాయకులు ఊటుకూరి గోపయ్య,రౌతు నాగులు,అమ్మపేట గ్రామశాఖ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వరరావు,నాయకులు దండా వెంకటేశ్వర్లు,ఊటుకూరి యాలాద్రి,కంచర్ల వెంకటేశ్వర్లు,కంచర్ల మంగతాయి,ఊటుకూరి భూషయ్య, ఊటుకూరి అశ్విని, ముప్పిడి మల్లయ్య, డేగల లక్ష్మణ్,వెంకటనారాయణ,కె వెంకన్న,కంచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని గెలుపుకై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని, తమ్మినేని చరిత్రను ప్రజలకు తెలుపుతూ ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య, బత్తినేని వెంకటేశ్వరరావు, జాలారు సంగయ్య, వేగినాటి బుచ్చిరామయ్య, మర్రి పెద్దబాబు, సన్మతిరావు, యండపల్లి వెంకట్రామయ్య, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, పెంట్యాల నాగేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, వరగాని మోహన్ రావు, దొడ్డ వెంకటప్పయ్య, సీతారాంరెడ్డి, మద్ది వెంకటరెడ్డి, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.మోహన్‌రావు, పి.సంగయ్య, నందిగామ కృష్ణ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఏటుకూరి శ్రీనివాసరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, కొప్పుల రామయ్య, తాటి వెంకటేశ్వర్లు, అరేంపుల ఉపేందర్, ఎం.పుల్లయ్య, పల్లె శ్రీనివాసరావు, నువ్వుల నాగేశ్వరరావు, వట్టికోట నరేష్, పొన్నం వెంకటరమణ, అద్దంకి తిరుమలయ్య, కారుమంచి గురవయ్య, పొన్నం భాస్కర్, మురళి, చాంద్ పాషా, దగ్గుపాటి వైకుంఠం, బాలరాజు, శానం వీరబాబు, సాల్వే ముత్తయ్య, టేకుమట్ల సీతమ్మ, పోతురాజు సావిత్రి, ఉష, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం



సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ రామన్నపేట కాలనీలో బుధవారం పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ్మినేని వీరభద్రం ఎన్నికల గుర్తు సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా ఇంటింటికి ప్రతి మహిళకి చెప్పుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ కన్వీనర్ పి.సంగయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పోతురాజు నాగమణి, రేపల్లి తిరపయ్య, పులి బుజ్జి రమణ, ఆర్.శ్రావణి, చిన్నారి, బానోతు కుమారి, కుమార్, చుక్కమ్మ ప్రమీల, జి .నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారాన్ని బుధవారం అంజనాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో డాక్టర్ మట్ట రాగమయి ని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నూతనకల్ గ్రామంలో ఇశ్నేపల్లి కరుణ చర్చి వద్ద మండల పరిధిలోని అన్ని గ్రామాల చర్చ్ ఫాదర్స్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పాస్టర్లు ఫాదర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీష్, కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని ప్రభాకర్‌రావు, డాక్టర్ మట్టా దయానంద్, తల్లాడ మండల నాయకులు రాయల రాము, అనిల్, కిన్నెర శ్రీను, వరి కొల్లి రమేష్, వంగూరి చిన్న, భూషణం వరికొల్లు వంశీ, గార్లపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సండ్ర గెలుపు కోసం తనయులు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలోని దళిత వాడలలో సత్తుపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రజా నేత సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ....వారి తనయులు సండ్ర భార్గవ్, తేజలు గడపగడపకు వెళ్లి జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. బుధవారం సండ్రని జరగబోవు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజా వాణిని అసెంబ్లీలో వినిపించేందుకు మరో అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవికుమార్, వల్లభనేని శ్రీనివాసరావు, కొరకప్పు ప్రసాద్, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఏఈఓ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కల్లూరు

వ్యవసాయ శాఖలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న జానపాటి కార్తీక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బుధవారం దశదిన కర్మకు హాజరైన తోటి మిత్రులు కార్తీక్ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఏఈఓగా పని చేస్తూ మృతి చెందిన కార్తీక్ కుటుంబానికి తోటి మిత్రులు ఆదుకోవాలనే సదుద్దేశంతో ఏఈఓ లు అందరూ కలసి కొంత డబ్బు సమకూర్చి చనిపోయిన రోజు మట్టి ఖర్చులకు 14 వేల రూపాయలు, దశదినకర్మ రోజు 57 వేల రూపాయలు, మొత్తం 71 వేల రూపాయలు జిల్లా ఏఈవోల సంఘం నాయకులు, గ్రామస్తుల సమక్షంలో కార్తీక్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓల ఫోరం జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జన్ పాల్, యూనిట్ సెక్రెటరీ నరేష్, ఏఈఓ యూనియన్ బాధ్యులు దీపక్‌రెడ్డి, నాగేశ్వరావు, సైదులు, వెంకట నరసయ్య ఎస్.కె హుస్సేన్ సాహెబ్, నాగరాజు, బిటియం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌కు నివాళులు

తల్లాడ : మండల పరిధిలోని బాలపేట గ్రామంలో నంద్యాల శ్రీకాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన దశదిన కర్మ బుధవారం నిర్వహించారు. ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ ఆర్ వీర మోహన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ డీ.భద్రరాజు, సర్పంచ్ కోసూరు వెంకట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నవతెలంగాణ-ముదిగొండ

మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో 80 సంవత్సరాల దాటిన 54 మంది వృద్ధులు,వికలాంగులకు టీం1, అధికారులు బుధవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు.మండలంలోని మాదాపురం సీతారాంపురం,కట్టకూరు, మేడేపల్లి, యడవల్లి, పాతలక్ష్మీపురం, గోకినేపల్లి, వెంకటాపురం, ముదిగొండ,సువర్ణాపురం,న్యూలక్ష్మీపురం, ఖానాపురం, పండేగుపల్లి, ముత్తారం, పమ్మి, వనంవారికిష్టాపురం, చిరుమర్రి గ్రామాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించినట్లు ఎంపిఓ పి సూర్యనారాయణ తెలిపారు.జర్నలిస్టులకు గురు శుక్రవారాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

మన భవిష్యత్ కోసం తుమ్మలని గెలిపించాలి

- ఆత్మీయ సమ్మేళనలో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి

నవతెలంగాణ-ఖమ్మం



నిస్సహాయంగా ఉండొద్దు ఓట్ అనే బ్రహ్మాస్త్రంతో అజయ్‌ని ఓడ గొట్టాలని, మన భవిష్యత్ కోసం తుమ్మలని గెలిపించాలని, తుమ్మల కాంగ్రెస్‌లో చేరడం నాకు గర్వంగా ఉందని, అజయ్‌ని మించి కేసీఆర్ అరాచకం చూశారని, ఈ ఎన్నికలు చారిత్రక మైనవన్నారు. బుధవారం ఖమ్మంలోని ఒయాసిస్ రిసార్ట్‌లో ఖమ్మంలో నివసించే కొరివి మండలం బలపాల గ్రామానికి చెందిన దేవరపల్లి కేశవరావు, రావూరి వెంకటేశ్వరరావు, ఈ.రామారావు, ధర్మరాజుతో పాటు పలువురు నాయకులు కలిసి తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనలో ఆమె మాట్లాడారు. దుర్మార్గుడు, దుష్టుడు అజయ్ డీఎన్ఏలోనే ప్రాబ్లం ఉందని, పువ్వాడ అజయ్ ఓటమి ఖాయమని, దుర్మార్గుడు, దుష్టుడు అజయ్ డీఎన్ఏలోనే ప్రాబ్లం ఉందన్నారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ఎప్పుడు బలపాల గ్రామస్థులు అండగా ఉన్నారు. బలపాల రావూరి వీరయ్య నన్ను ఎంతో ప్రోత్సహించారని, ఖమ్మంలో అరాచకంపై బటన్ నొక్కి తీర్పు ఇవ్వాలన్నారు. నా రాజకీయ లక్ష్యం గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీ సస్య శ్యామలం చేయడమేనని, అరాచక శక్తులు రాజ్య మేలుతుంటే అలాగే ఉండాలా ఖమ్మం ఎన్నిక పై కోట్ల లో బెట్టింగ్‌లు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మానుకొండ రాధా కిషోర్, దీపక్ చౌదరి, శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తాం

- బీఆర్ఎస్ మధిర అభ్యర్థి కమల్ రాజు

నవతెలంగాణ-మధిర



దేశంలో ఎక్కడా లేనివిధంగా దళితుల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని సృష్టించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, ఈ ఎన్నికల్లో గెలిస్తే ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. బుధవారం మధిర మండలంలోని అల్లినగరం బయ్యారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నిరంతరం విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ గెలవాలన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీని మధిరలో గెలిపించుకుంటే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావూరి శ్రీను, రంగిశెట్టి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ నండ్రు సుశీల, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టి గెలుపుకోసం ప్రచారం

నవతెలంగాణ-మధిర

భట్టి విక్రమార్క విజయాన్ని కోరుకుంటూ మధిర మున్సిపాలిటీ 16 వవార్డులో గడప గడపకూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి, కాంగ్రెస్ జండాలు చేతబూని, కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భట్టి విక్రమార్కను గెలిపించాలి అంటూ నినాదాలు చేసారు. భట్టి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఆరు సంక్షేమ గ్యారంటీ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టి భట్టికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లాది హనుమంతరావు, వేమూరి సునీల్, జమ్ముల కోటేశ్వరరావు, చిన్నం స్వామి, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, యన్నం కోటేశ్వరరావు, మిరియాల రమణ గుప్తా, కోనా ధని, రంగా శ్రీనివాసరావు, టివి. రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేయండి

పాలడుగు భాస్కర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-మధిర

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి సీపీఐ(ఎం) మధిర ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధ వారం మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బంజారా కాలనీలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శీలం. నరసింహారావు, మండల కార్యదర్శి మందా సైదులు, పట్టణ కార్యదర్శి ఫణింద్ర కుమారి, తేలబోలు రాధాకృష్ణ, పడకండి మురళి, టీ. రామ తులసమ్మ, రాజారావు విజయలక్ష్మి లు, విజయ్, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలకు సహకరించాలి

ఎస్సై మహమ్మద్ రఫీ

నవతెలంగాణ-మధిర

వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని రూరల్ ఎస్సై మహమ్మద్ అపతాల్ రఫీ అన్నారు. బుధవారం ఎస్సై రఫీ తన సిబ్బందితో కలిసి మాటూరు క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం డబ్బుల పంపిణీని అరికట్టేందుకుగాను అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

సండ్రా రోడ్డు షోలకు జననీరాజనం

- **గొర్రెల పథకం లబ్ధిదారులకు నగదు బదిలీ అందిస్తా**

నవతెలంగాణ-పెనుబల్లి



బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారానికి బుధవారం రోడ్ షోలో ప్రజలు ఘన స్వాగతం పలికారు . మండల పాడు లంకపల్లి ఏరుగట్ల పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సండ్ర మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని శంకుస్థాపన చేసిన ఏ ఒక్క పనిని ఆపే ప్రసక్తే లేదని ఎన్నికల అనంతరం పనులు ప్రారంభిస్తారు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. మండల పాడు లంకపల్లిపల్లి గ్రామాల్లో గొర్రెల పథకం కోసంలు బ్యాంక్ అకౌంట్లో జమ చేసిన లబ్ధిదారుల అందరికీ నగదు బదిలీపగిలి పథకం ద్వారా రుణం అందించే బాధ్యత తనదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఎన్నికల వాగ్దానాలను నమ్మి మోసపోవద్దు అని, కాంగ్రెస్ హయాంలో ఏ ఏ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు,చెలికాని రాజబాబు, సోమరాజు శివరామ ప్రసాద్ చెలి కాని నీలాద్రి బాబు, కనగాల వెంకట్రావు మండదపు అశోక్, తాళ్లూరు శేఖర్ రావు బెల్లంకొండ చలపతి., లగడపాటి శ్రీను, ఎలమర్తి శ్రీను., పెనుబల్లి సర్పంచ్ తావు నాయక్, భూక్య ప్రసాద్, పాల్గొన్నారు.

అమరవీరులను ఆదుకోకపోవడం బాధాకరం

- **తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ కేవీ కృష్ణారావు**

నవతెలంగాణ-సత్తుపల్లి



తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ కేవీ కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సత్తుపల్లి వచ్చిన ఆయన సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయికి మద్దతుగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కృష్ణారావు మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగుల శాతం గణనీయంగా పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ దోపిడీ పోకడలు రాజ్యమేలుతున్నాయన్నారు. కేసీఆర్ తన కుటుంబ రాజకీయ ప్రయోజనాల కోసం మిగతా సబ్బండ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యతను తగ్గించడం జరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, ప్రాజెక్టుల మాఫియా ఈ విధంగా కార్యక్రమాన్ని మాఫియా కనుసన్నల్లోనే నడుస్తున్నాయన్నారు. ఖజానాను ఖాళీచేసి రాష్ట్రాన్ని రూ. 5లక్షల కోట్ల అప్పుల పాల్జేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చ.గ స్థలాన్ని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ప్రకటించిన నేపథ్యంలో ప్రతి ఉద్యమకారుడు తమవంతుగా 10 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేయించేలా కృషి చేయాలన్నారు. సత్తుపల్లిలో మట్టా రాగమయి గెలుపుకోసం అందరం కృషిచేద్దాం మన్నారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, నాయకులు భూక్యా రాంబాబు నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్, బట్టు రాజేందర్ నాయక్, బెల్లంకొండ నాగేశ్వరరావు, యాగదిరి చారి, సంగయ్య సైదులు, దొడ్డా శ్రీనివాసరెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

- **నిరంతర నిఘా, పోలీస్ తనిఖీలు**
- **గోడ రాతలు, సీ విజిల్ మొబైల్ యాప్ ద్వారా విస్తృత ప్రచారం**

నవతెలంగాణ-ముదిగొండ



తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు ఎలక్షన్ కమిషన్ ఈనెల 30న ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై మండలంలో వివిధ గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ బూతుల వద్ద, పాఠశాల గోడల మీద గోడ రాతలు, సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. సి విజిల్ యాప్ మొబైల్ ఫోన్లో ఎలా డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని డెమోను వివిధ పాఠశాలలో ప్రదర్శిస్తూ వివరిస్తున్నారు. తాసిల్దార్, ఎంపీడీవో పర్యవేక్షణలో పోలింగ్ బూత్లను సందర్శించి పరిశీలించారు. బిఎల్వోలతో మాట్లాడి ఓటర్లకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు, డబ్బు, మద్యం పంపిణీ చేయటంపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎన్నికల్లో ప్రశాంతంగా జరిపేందుకు మండల పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై ఎస్సై గజ్జల నరేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వల్లభిలో అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ నిరంతరం నిఘా పెట్టారు. పోలీస్ నిఘా విభాగాల అధికారులు, విజిలెన్స్ పోలీస్ సిబ్బంది గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. బెల్ట్ షాపులను మూసివేసి నగదు, మద్యం రవాణాపై నిఘా పెంచారు. తాసిల్దార్ ఎర్రపాటి రామారావు, ఎంపీడీవో విడివి అశోక్ కుమార్ ఎంపీఓ పి.సూర్యనారాయణ గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు ద్వారా అందజేస్తున్నారు. మండలంలో 55 బూతుల ద్వారా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల నిర్వహించేందుకు, ఓటర్లు రాజకీయ పార్టీ వారు సహకరించేందుకు చర్యలు చేపట్టారు.

'ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌కే మద్దతు'

నవతెలంగాణ-ఖమ్మం



ప్రస్తుతం దేశంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో ధార్మిక పండితులు పలుమార్లు సమావేశమై, అనేక సంప్రదింపుల అనంతరం దేశంలో లౌకికత, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని నిర్ణయించినట్లు జమీయత్ ఉలేమా ఏ హింద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మౌలానా అబ్దుల్ సత్తార్ తెలిపారు. జమియత్ ఉలేమా ఎ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మౌలానా సయీద్ అహ్మద్ ఖాస్మి అధ్యక్షతన బుధవారం స్వీటెల్ రిసార్ట్లో ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థులకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ అబ్జర్వర్, మహారాష్ట్ర మాజీ హోంమంత్రి ఆరిఫ్ నసీమ్ మాట్లాడుతూ కెసిఆర్ నిజమైన సెక్యులర్ వాది కాదని , అతడు మోడీతో నడిచే వ్యక్తి అని స్పష్టం చేశారు. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, హజ్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండంగా నాలుగు శాతం రిజర్వేషన్లను ముస్లిం మైనార్టీలకు ఇవ్వగా ప్రస్తుతం ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని వాగ్దానం చేసి, విస్మరించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ మేరకు మైనార్టీ అభ్యర్థులకు సీట్లు కేటాయించలేదని విమర్శించారు. జమీయత్ ఉలేమా ఎ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మౌలానా సయీద్ అహ్మద్ ఖాస్మీ మాట్లాడుతూ తమ సంస్థ దేశ పూర్వ స్వాతంత్రం కోసం గళం విప్పిన తొలి సంస్థని, తమ సంస్థ ద్వారా ఎందరో ఉలేమాలు బలిదానాలు చేశారని , దేశ విభజనను వ్యతిరేకించి, దేశ సంవిధానాన్ని లౌకికతతో ముందుకు పోయే విధంగా సలహా సూచనలు ఇచ్చిన తమ సంస్థ ఏనాడు మత రాజకీయాలకు ప్రోత్సహించలేదన్నారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సభ ద్వారా తనకు తన గెలుపుపై ఎలాంటి సందేహాలు లేకుండా పోయాయన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పాటుపడతానని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. మీ మనిషిగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. జేయూహెచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా, రాష్ట్ర స్థాయి ధార్మిక పండితులు, నగరంలోని పలు మసీదుల ఇమాములు, ఖతీబ్‌లు, ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అసద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భట్టి గెలిస్తేనే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-మధిర

భట్టి విక్రమార్క గెలిస్తేనే వ్యాపారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు. మధిర మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సుమారు 200 మంది చిరు వ్యాపారుల జీవితాలను ఛిద్రం చేసిందని, చిరు వ్యాపారులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాబట్టి బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలంటే భట్టి విక్రమార్క మధిరలో గెలవాలని వారికే మా మద్దతిస్తామని మీరు గెలిచిన తర్వాత మా బ్రతుకుల్లో వెలుగులు నింపాలని వారు నందిని కోరారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడారు. ఈనెల 30న జరిగే మధిర అసెంబ్లీ ఎన్నికల్లో "హస్తం" గుర్తుపై ఓటేసి భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు, టిడిపి, సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

31వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ 2023లో రాష్ట్రస్థాయికి ఎంపికైన త్రివేణి విద్యార్థులు

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలో జరిగిన 31వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టులలో త్రివేణి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపి కయ్యారు. వీరు చేసిన "ఎకో సిస్టం బేస్ట్ అప్రోచ్ ఫర్ సెల్ఫ్ రిలయన్స్" అనే ఉప అంశంలో గ్రానైట్ వ్యర్థాలతో పర్యావరణం, నీరు, భూమి, ఎలా కలుషితమవుతుందో, పరిష్కార మార్గాలపై దార్నిస్ బాలాజీ, అఖిలేరెడ్డి అను విద్యార్థులు చేసిన ప్రాజెక్టుకు కె.రోశయ్య గైడ్ టీచరుగా వ్యవహరించారు. ఈ ప్రాజెక్టు జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని పొంది రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైంది. అంతేకాక రెండు కన్సోలేషన్ బహుమతులు త్రివేణి పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. వీటిలో బాంబో సస్టైనబుల్ ప్రాజెక్టు ప్రవళిక రేవతి ప్రసన్న అనే విద్యార్థుల చేత గైడ్ టీచర్ రవికుమార్ చేయించారు. మరో ప్రాజెక్టు న్యూట్రిషనల్ వాల్యూస్ ఆఫ్ సీజనల్ లోకల్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ అనే అంశంపై దేదీవ్య, జ్ఞానేశ్వరి అనే విద్యార్థినుల చేత గైడ్ టీచర్ కావ్య చేయించారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయులు అభినందించారు.

కలకోటలో సీపీఐ, కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ - బోనకల్

ఈ నెల 30న మధిర నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క గెలుపుకై సిపిఐ, కాంగ్రెస్ గ్రామ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టి పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ లో కాంగ్రెస్ గాలి వీస్తుందని, 80 స్థానాలపైగా కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. సిపిఐ బలపరిచిన మధిర నియోజకవర్గ అసెంబ్లీ మల్లు భట్టివిక్రమార్క గెలుపు ఖాయమన్నారు. ఈ నెల 25న మధిరకు ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ రానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు యంగల కేశీ, చావా రామకృష్ణ, భద్రునాయక్, తోటపల్లి కోటయ్య యంగల మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-ఖమ్మం

పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించబడుచున్న శ్రీ కష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు తెలుగు, హిందీ, సోషల్ ఫిజికల్ సైన్స్,కెమిస్ట్రీ అండ్ కంప్యూటర్ సబ్జెక్టులలో విద్య బోధించుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఛైర్పర్సన్ హ్యుదయమీనన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు మెయిల్ పంపించుటకు ఈనెల 25 చివరి తేదీ అని తెలిపారు. మెయిల్ అడ్రస్ kpmschoolkhammam@gmail.com ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9440525093ను సంప్రదించాలని పేర్కొన్నారు.

వంగూరి సుదర్శన్‌కు పరామర్శ

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన వంగూరు సుదర్శన్ అనారోగ్యంతో, బాధపడుతున్నారు. బుధవారం ఆయనను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.